ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 641

ఉదయం 122298

Telephone: 4343

చందా రేట్లు

	సం॥ చందా రు. ప. పై	సడ్డా చందా రు. ప. పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, బో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

మీ కుటుంబంలో అందరికీ కావలసిన... అన్నిరకముల వస్త్రాలకు మెహర్ క్లాత్‌షాప్
ఏలూరు రోడ్, విజయవాడ-2.
ఫోన్: 4134 మరియు 5948

సంపుటి 7 :: సంచిక 251 | విజయవాడ, మార్చి 15, 1967 బుధవారం | 6 పేజీలు :: 12 పైసలు

"శ్రీ సంజీవరెడ్డి మినహాయింపులో నా ప్రమేయం లేదు"

ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన వెంటనే హైదరాబాద్‌లో శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 14—

కేంద్ర క్యాబినెట్ నుంచి శ్రీ సంజీవరెడ్డి మినహాయింపులో తనకెట్టి ప్రమేయంలేదని, ప్రధాని శ్రీ మతిఇందిరా గాంధి తనకు తానుగా తీసుకొన్న నిర్ణయమేనని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నే డిక్కడ చెప్పారు.

మంత్రివర్గం విస్తరణగాని, కేంద్ర మంత్రిగా నియమితులైన డాక్టర్ చెన్నారెడ్డి రాజీనామావల్ల ఏర్పడిన ఖాళీని నింపడంగాని ఇప్పుడే జరగబోదని ఆయన తెలియజేశారు

ఢిల్లీలో వారంరోజులు గడపి నే డిక్కడకు తిరిగి వచ్చిన సందర్భంగా పత్రికల వారితో మాటాడుతూ ఆయన పై విధంగా వివరించాడు.

(ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి పట్టుబట్టడంవల్లనే కేంద్ర క్యాబినెట్‌లోకి శ్రీ సంజీవరెడ్డిని తీసుకొనలేదని ఢిల్లీనుంచి వార్తలు వచ్చినవి).

మీ మంత్రివర్గంలో చేరవలసిందిగా శ్రీ సంజీవరెడ్డిని ఆహ్వానిస్తారా? అని ఒక విలేకరి ప్రశ్నించగా" ఇతరులను అవమాన పరిచేప్రవృత్తి నాదికాదు"అని ఆయన సమాధాన మిచ్చారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ 1956లో శ్రీ బెజవాడ గోపాలరెడ్డిని శ్రీ సంజీవరెడ్డి తన మంత్రివర్గంలోకి తీసుకొనడానికి దీనికి సూచ్యంలేదని ఆయన అన్నారు. ఇది అప్పటి పరిస్థితికి భిన్నమైనదని ఆయన చెప్పాడు. "నాతో ఎవరూ పోటీ చేయ లేదు" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పాడు.

శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రివంటి పదవులన్నింటినీ నిర్వహించారని ఆయన అన్నారు. "అయనకు తాత్కాలికంగా పదవి లేకపోవచ్చు శ్రీ సంజీవరెడ్డి ఎదవిలోవున్నా లేకపోయినా అందరూ గౌరవించదగ్గవ్యక్తి" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు

తాను ఢిల్లీలోవుండగా శ్రీ సంజీవరెడ్డిని పెంచుసార్లు కలుసుకొన్నానని ఆయన అన్నారు తాను ఈ ఉదయం కూడా శ్రీ సంజీవరెడ్డితో 45 నిమిషాలు గడిపినట్టు ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఆర్థిక శాఖను తాను తాత్కాలికంగా నిర్వహించ గలనని, తాత్కాలిక బడ్జెట్టును తానే ప్రతిపాదించగలనని ముఖ్యమంత్రి చెప్పారు.

రాజ్యసభకు డాక్టర్ చెన్నారెడ్డి

రాజ్యసభకు ఏర్పడిన రెండు ఖాళీలలో ఒకస్థానానికి డాక్టర్ చెన్నారెడ్డి ఎన్నికకాగలరని మరొక స్థానానికి శ్రీమతి యశోదా రెడ్డిని నామినేటే చేయగలమని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

శ్రీకాకుళం ఉపఎన్నిక

శ్రీకాకుళం లోకసభకు జరగనున్న ఉపఎన్నికకు ఎవరిని నిలబెట్టాలన్న విషయమై ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని ముఖ్యమంత్రి చెప్పారు. ఆ నియోజకవర్గం నుంచి లోకసభకు స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగా పోటీ చేస్తారు.

17 వ తేదీన ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ సమావేశం

రాజ్యసభకు అభ్యర్థులను నిర్ణయించడానికి 17 వ తేదీన ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ సమావేశం కానుందని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియ జేశారు.

మంత్రివర్గం విస్తరణ సమస్య

మంత్రివర్గంలో ఏర్పడిన ఖాళీని నింపు తారా అని ప్రశ్నించగా ముఖ్యమంత్రి మంత్రివర్గానికి నిర్దిష్ట పరిమాణం ఎక్కడా లేదు గనుక "ఖాళీలు ఏమీ లేవ"ని వివరించారు.

వచ్చే నెల మొదట్లో అసెంబ్లీ సమావేశం ముగిసిన తర్వాత మాత్రమే ఈ విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది.

దేశంలో అన్ని రాష్ట్రాల మంత్రివర్గాలకంటె ఆంధ్ర మంత్రివర్గం మిక్కిలి చిన్నదని ఆయన అన్నారు.

అయితే, ఏప్రిల్ రెండవ తేదీన శాసనసభ సమావేశం ముగిసిన తరువాత ఈ విషయాన్ని గురించి ఆలోచించగలనని అన్నారు.

సయోధ్యకు ప్రాతినిధ్యం

సయోధ్య వర్గానికి ప్రాతినిధ్యం ఏ మాత్రం లేని కారణంగా, మంత్రివర్గ నిర్మాణం ముఖ్యమంత్రి లోగడ ప్రకటించిన భావాలకు ప్రతిబింబంగా లేదని ఒక విలేకరి పేర్కొనగా శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలా అన్నారు.

"విశ్వాసం, ఏకాభిప్రాయం మీటికి నూరుపాళ్లు వుండాలని నేను ఆశిస్తున్నాను. వాస్తవానికి ఏకాభిప్రాయంవల్ల ఉత్తమ ఫలితాలు చేకూరగలవని నేను విశ్వసిస్తున్నాను."

ముఖ్యమంత్రి పార్టీ సభ్యులందరను ఒకే విధంగా గౌరవించగలనని చెప్పారు గిదా

(మిగతా 3 వ పేజీలో)



తిరుచిరాపల్లిలోని ఆర్డినెన్స్ ఫాక్టరీలో తయారైన ఆటోమేటిక్ రైఫిల్‌ను పరిశీలిస్తున్న ప్రధాని ఇందిరా గాంధిని, కేంద్ర మంత్రి శ్రీ చావన్‌ను చిత్రంలో చూడవచ్చు

హిమాచల్ ప్రదేశ్ కొత్త మంత్రివర్గం

పర్మార్ నాయకత్వాన ప్రమాణ స్వీకారం

సిమ్లా, మార్చి 14 — డాక్టర్ వై ఎస్. పర్మార్ నాయకత్వాన ముగ్గురు సభ్యులుగల హిమాచల్ మంత్రివర్గం నేడు పదవీ బాధ్యతలను స్వీకరించింది. శ్రీ లాల్ చంద్ ప్రార్థి, ఎ.హెచ్. హరిరామ్‌లు తక్కిన ఇద్దరు మంత్రులు.

తొలుత వారు రాజ్‌నివాస్‌లో నిరాడంబరంగా జరిగిన ఉత్సవంలో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నరు శ్రీ వి. విశ్వనాథన్ వారిచే పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు.

డాక్టర్ పర్మార్ సాధారణ పరిపాలన, హోం, ప్లానింగ్ అభివృద్ధి విద్య, సి.డబ్ల్యు.డి. వ్యవసాయ పశు సంరక్షణ, ఆర్థిక శాఖ అడవులు, పరిశ్రమల శాఖలను నిర్వహిస్తారు.

శ్రీ ప్రార్థి సాంఘిక సంక్షేమం, పబ్లిక్ సహకారం, రెవెన్యూ, ఎక్సయిజు, వైద్య ప్రజారోగ్య శాఖలను నిర్వహిస్తారు. స్థానిక స్వపరిపాలన, సివిల్ సప్లయిస్, పంచాయితీలు ఎలెక్షన్లు, రవాణా శాఖలను శ్రీ హరిరామ్ నిర్వహిస్తారు.

శ్రీ మురార్జి కృతజ్ఞతలు

న్యూఢిల్లీ, మార్చి 14 — తన ప్రధాన మంత్రిగా పదవీ స్వీకారం చేసిన సందర్భంలో తమ శుభాకాంక్షలను అందజేసిన మిత్రులందరకు శ్రీ మురార్జీదేశాయి తన కృతజ్ఞతలు తెలియజేశాడు.

ప్రతి ఒక్కరికి వ్యక్తిగతంగా తన కృతజ్ఞతలు తెలపడం సౌకర్యం కాకపోయినందున పత్రికాముఖంగా తన కృతజ్ఞతలు స్వీకరించవలసిందిగా శ్రీ మురార్జీ వారిని అభ్యర్థించారు.

సంజీవరెడ్డి పదవీచ్యుతపట్ల శ్రీ కామరాజ్ అసంతృప్తి

మంత్రివర్గ సభ్యుల జాబితా చూసినప్పుడే ప్రధానికి తెలియజేసినట్టు న్యూఢిల్లీవార్త

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 14—

కేంద్ర మంత్రివర్గం నుంచి శ్రీ సంజీవరెడ్డి మినహాయింపు పట్ల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ అసంతృప్తి వ్యక్తంచేసినట్టు తెలుస్తున్నది.

కొత్త మంత్రివర్గ సభ్యుల జాబితాను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ఉదయమే శ్రీ కామరాజ్‌కు చూపెటినట్లు వే డిక్కడకు ఢిల్లీ నుంచి వచ్చిన వార్తల వల్ల తెలియ వచ్చింది.

శ్రీ సంజీవరెడ్డి మినహాయింపు పట్ల శ్రీ కామరాజ్ అసంతృప్తి వ్యక్తపరచినప్పటికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మంత్రివర్గ సభ్యుల జాబితాను గురించి పునఃపరిశీలించలేదని తెలుస్తున్నది.

మంత్రివర్గం నుంచి శ్రీ సంజీవరెడ్డిని మినహాయించాలని కోరినవారిలో శ్రీ మురార్జీ దేశాయి లేరని కూడా తెలుస్తున్నది.

శ్రీ సంజీవరెడ్డిని మినహాయించి, ఆయన స్థానంలో ఆంధ్ర నుంచి మరొకరిని నియమించడం వల్ల శ్రీమతి ఇందిరా గాంధిని జరపదలచిన ముఖ్యులలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎక్కువ ప్రయోజనం పొందారని కూడా ఆ వార్త తెలియజేసింది.

పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంట్ క్యాబినెట్ హోదాను ఆశిస్తున్న శ్రీ రామమూర్తి, పీపుల్స్ మంత్రిగా చేర్చుకొనడాన్నికూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి తీవ్రంగా వ్యతిరేకించినట్లు ఇక్కడకు చేరిన మరొక వార్తద్వారా తెలుస్తున్నది.

తుదిక్షణంలో శ్రీ దినేష్‌సింగ్ జోక్యం పలితంగా శ్రీ రఘురామయ్యకు మంత్రి పదవి ఇవ్వడం జరిగింది.

ఇందిరా గాంధి పాత మంత్రివర్గంలో ఆంధ్రకు ఇద్దరు మంత్రులుండేవారు. అయితే, ప్రస్తుతం ఒక్కరినే నియమించడం జరిగింది.

డాక్టర్ కె. ఎల్. రావుకు క్యాబినెట్ హోదా ఇవ్వాలని ఆంధ్ర ముఖ్యమంత్రి ఎందుకు కోరలేదో విచిత్రంగా వున్నది.

పెరుగుతున్న ధరల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసికొని వచ్చే దృష్టితో గురువారం నాడు గుజరాత్ అసెంబ్లీ ముందు ప్రదర్శన జరపడానికి ప్రజాసోషలిస్టు పార్టీ నిశ్చయించినట్టు అహమ్మదాబాదు వార్త.

ప్రస్తుతానికి మంత్రివర్గం విస్తరణ ప్రశ్న లేదని వెల్లడి

ఆర్థికశాఖను తాత్కాలికంగా తానే నిర్వహించగలననికూడా ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 14—

కేంద్ర క్యాబినెట్ నుంచి శ్రీ సంజీవరెడ్డి మినహాయింపులో తనకెట్టి ప్రమేయంలేదని, ప్రధాని శ్రీ మతిఇందిరా గాంధి తనకు తానుగా తీసుకొన్న నిర్ణయమేనని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నే డిక్కడ చెప్పారు.

మంత్రివర్గం విస్తరణగాని, కేంద్ర మంత్రిగా నియమితులైన డాక్టర్ చెన్నారెడ్డి రాజీనామావల్ల ఏర్పడిన ఖాళీని నింపడంగాని ఇప్పుడే జరగబోదని ఆయన తెలియజేశారు

ఢిల్లీలో వారంరోజులు గడపి నే డిక్కడకు తిరిగి వచ్చిన సందర్భంగా పత్రికల వారితో మాటాడుతూ ఆయన పై విధంగా వివరించాడు.

(ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి పట్టుబట్టడంవల్లనే కేంద్ర క్యాబినెట్‌లోకి శ్రీ సంజీవరెడ్డిని తీసుకొనలేదని ఢిల్లీనుంచి వార్తలు వచ్చినవి).

మీ మంత్రివర్గంలో చేరవలసిందిగా శ్రీ సంజీవరెడ్డిని ఆహ్వానిస్తారా? అని ఒక విలేకరి ప్రశ్నించగా" ఇతరులను అవమాన పరిచేప్రవృత్తి నాదికాదు"అని ఆయన సమాధాన మిచ్చారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ 1956లో శ్రీ బెజవాడ గోపాలరెడ్డిని శ్రీ సంజీవరెడ్డి తన మంత్రివర్గంలోకి తీసుకొనడానికి దీనికి సూచ్యంలేదని ఆయన అన్నారు. ఇది అప్పటి పరిస్థితికి భిన్నమైనదని ఆయన చెప్పాడు. "నాతో ఎవరూ పోటీ చేయ లేదు" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పాడు.

శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రివంటి పదవులన్నింటినీ నిర్వహించారని ఆయన అన్నారు. "అయనకు తాత్కాలికంగా పదవి లేకపోవచ్చు శ్రీ సంజీవరెడ్డి ఎదవిలోవున్నా లేకపోయినా అందరూ గౌరవించదగ్గవ్యక్తి" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు

తాను ఢిల్లీలోవుండగా శ్రీ సంజీవరెడ్డిని పెంచుసార్లు కలుసుకొన్నానని ఆయన అన్నారు తాను ఈ ఉదయం కూడా శ్రీ సంజీవరెడ్డితో 45 నిమిషాలు గడిపినట్టు ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఆర్థిక శాఖను తాను తాత్కాలికంగా నిర్వహించ గలనని, తాత్కాలిక బడ్జెట్టును తానే ప్రతిపాదించగలనని ముఖ్యమంత్రి చెప్పారు.

రాజ్యసభకు డాక్టర్ చెన్నారెడ్డి

రాజ్యసభకు ఏర్పడిన రెండు ఖాళీలలో ఒకస్థానానికి డాక్టర్ చెన్నారెడ్డి ఎన్నికకాగలరని మరొక స్థానానికి శ్రీమతి యశోదా రెడ్డిని నామినేటే చేయగలమని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

శ్రీకాకుళం ఉపఎన్నిక

శ్రీకాకుళం లోకసభకు జరగనున్న ఉపఎన్నికకు ఎవరిని నిలబెట్టాలన్న విషయమై ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని ముఖ్యమంత్రి చెప్పారు. ఆ నియోజకవర్గం నుంచి లోకసభకు స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగా పోటీ చేస్తారు.

17 వ తేదీన ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ సమావేశం

రాజ్యసభకు అభ్యర్థులను నిర్ణయించడానికి 17 వ తేదీన ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ సమావేశం కానుందని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియ జేశారు.

మంత్రివర్గం విస్తరణ సమస్య

మంత్రివర్గంలో ఏర్పడిన ఖాళీని నింపు తారా అని ప్రశ్నించగా ముఖ్యమంత్రి మంత్రివర్గానికి నిర్దిష్ట పరిమాణం ఎక్కడా లేదు గనుక "ఖాళీలు ఏమీ లేవ"ని వివరించారు.

వచ్చే నెల మొదట్లో అసెంబ్లీ సమావేశం ముగిసిన తర్వాత మాత్రమే ఈ విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది.

దేశంలో అన్ని రాష్ట్రాల మంత్రివర్గాలకంటె ఆంధ్ర మంత్రివర్గం మిక్కిలి చిన్నదని ఆయన అన్నారు.

అయితే, ఏప్రిల్ రెండవ తేదీన శాసనసభ సమావేశం ముగిసిన తరువాత ఈ విషయాన్ని గురించి ఆలోచించగలనని అన్నారు.

సయోధ్యకు ప్రాతినిధ్యం

సయోధ్య వర్గానికి ప్రాతినిధ్యం ఏ మాత్రం లేని కారణంగా, మంత్రివర్గ నిర్మాణం ముఖ్యమంత్రి లోగడ ప్రకటించిన భావాలకు ప్రతిబింబంగా లేదని ఒక విలేకరి పేర్కొనగా శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలా అన్నారు.

"విశ్వాసం, ఏకాభిప్రాయం మీటికి నూరుపాళ్లు వుండాలని నేను ఆశిస్తున్నాను. వాస్తవానికి ఏకాభిప్రాయంవల్ల ఉత్తమ ఫలితాలు చేకూరగలవని నేను విశ్వసిస్తున్నాను."

ముఖ్యమంత్రి పార్టీ సభ్యులందరను ఒకే విధంగా గౌరవించగలనని చెప్పారు గిదా

(మిగతా 3 వ పేజీలో)

రాజస్థాన్ పరిణతి:

రాష్ట్రపతి వద్దకు సంయుక్తదళం ఎమ్. ఎల్. ఏ. లపయనం

రాష్ట్రంలో పరిస్థితిని, అసెంబ్లీలో తమపార్టీ బలాబలాలను వివరించే నిమిత్తం

ప్రెసిడెంట్ పాలన విధింపుపట్ల ప్రతిపక్షాల నిరసన

జైపూర్ మార్చి 14—

రాజస్థాన్‌లో ప్రస్తుత పరిస్థితిని గురించి, రాష్ట్రంలో రాష్ట్రపాలన విధించడంపట్ల ప్రజల అభిప్రాయాలను గురించి రాష్ట్రపతికి కూలంకషంగా వివరించే నిమిత్తం సంయుక్త దళానికి చెందిన 82మంది శాసన సభ్యులు ఢిల్లీ వెళ్ళడానికి నిర్ణయించు కొన్నారు

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించడాన్ని ప్రతి పక్షాలు తీవ్రంగా విమర్శించాయి ఈ విధమైన చర్య ప్రజాస్వామానికే గొడ్డలిపెట్టు వంటిదని వారు పేర్కొన్నారు

సంయుక్త దళానికి చెందిన శాసనసభ్యులు మొత్తం 82మంది వున్నారు. 183 మంది సభ్యులుగల రాజస్థాన్ అసెంబ్లీలో తమపార్టీ మెజారిటీని గురించి వివరించడంలోనే రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను వారు కోరగలరట.

సంయుక్తదళం నాయకుడు శ్రీ మహారావల్ లక్ష్మణ్‌సింగ్ ఢిల్లీ వెడుతున్న శాసన సభ్యులకు నాయకత్వం వహిస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, గవర్నర్ శ్రీ సంపూర్ణానంద్‌లు రాజస్థాన్‌లో కాంగ్రెసుబలం గురించి రాష్ట్రపతికి అసత్యపు సమాచారాన్ని మాత్రమే అందజేశారని సంయుక్త దళానికి చెందిన అధికార ప్రతినిధి ఒకరు నిన్న పత్రికా గోష్ఠిలో ప్రకటించారు

కాంగ్రెసులో 91 మంది సభ్యులు మాత్రమే వున్నట్టు ఆయన చెప్పారు.

రాష్ట్రపతి పాలన విధింపు: సంయుక్తదళం చర్చ

రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధింపు ఫలితంగా ఏర్పడే పరిస్థితులను గురించి నిన్నరాత్రి రాజమహల్‌లో జరిగిన అత్యవసర సమావేశంలో సంయుక్త దళానికి చెందిన ప్రజాస్వామ్య రక్షణ కార్యాచరణ సమితి చర్చించింది. మహారాణి గాయత్రీ దేవి కూడా ఈ సభకు హాజరయ్యారు.

కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయ అయన స్వష్టంచేశారు.

ప్రతిపక్షాలు సాగించినవ్యతిరేకోద్యమంలో ఎనిమిదిమంది మృతిచెందారని, పెళ్ళుమందికి గాయాలు తగిలాయని ఈ విషయం తన హృదయాన్ని బాగా కదిలించి వేసినట్టు శ్రీ సుఖాడియా వివరించాడు.

గత కొద్దిరోజులుగాకొంతమంది వ్యక్తులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని, వారి ప్రవర్తనవల్ల ప్రస్తుత పరిస్థితిలో రాష్ట్రంలో ఇంకా సంఘ విద్రోహశక్తులు హెచ్చుపెరిగి శాంతిభద్రతల పరిస్థితి కే ప్రమాద మేర్పడగలదని శ్రీ సుఖాడియా పేర్కొన్నారు.

సకల సౌభాగ్యాలతో రాజస్థాన్ విలసిల్లాలన్నదే తన ఆశయమని, గత 16 సంవత్సరాలుగా మంత్రిగాను, ముఖ్యమంత్రిగాను ఈ ఆశయ సాధనకే తాను కృషి చేశానని ఆయన పేర్కొన్నారు.

అందువల్లనే రాష్ట్ర ప్రజల క్షేమం కోరి తాను పైలొలగుతున్నట్టు గవర్నరుకు శ్రీ సుఖాడియా లేఖ వ్రాశారు.

గవర్నర్ నివేదిక

రాజస్థాన్ అసెంబ్లీని హఠాత్తుగా రద్దుచేసి రాష్ట్రపాలనను కేంద్రం స్వీకరించాలని గవర్నరు సిఫారసు చేసినట్టు తెలుస్తున్నది. కాని రాజస్థాన్ అసెంబ్లీని కొంతకాలంపాటు సస్పెండ్ చేయాలని మాత్రమే కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

రాజస్థాన్‌లో అల్లర్లు సద్దుమణిగి ప్రశాంత వాతావరణం నెలకొనగానే రాజస్థాన్ ప్రజాస్వామ్య రీతిలో ప్రభుత్వం నెలకొల్పే ఉద్దేశంతో గవర్నరు నూతనకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరించినట్టు పత్రికలు వర్గాలనుంచి అందిన వార్తలద్వారా తెలుస్తున్నది.

అసెంబ్లీ కొంతకాలం వరకు మాత్రమే సస్పెండ్ చేయబడినట్టు ఆ వార్తలు తెలుపుతున్నాయి.

రాజస్థాన్‌లో ప్రశాంత పరిస్థితి ఏర్పడగానే ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని తిరిగి ఏర్పాటు చేయడానికి కేంద్రం పై నిర్ణయాన్ని గైకొన్నట్టు తెలియవచ్చింది.

రాష్ట్రంలో కాంగ్రెసు పాలనను కొనసాగనీయరాదని ప్రతిపక్షాలు కంకణం కట్టుకొన్నాయని తెలుపుతూ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా వ్రాసిన లేఖను స్వీకరించిన పిమ్మట గవర్నర్ కేంద్రానికి పైవిధంగా సిఫారసు చేయడం జరిగింది.

కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఇంకేమూడు

(మిగతా 4 వ పేజీలో)

పి. సి. సి. అధ్యక్షపదవి

ఒక నెలరోజులలో తాను రాజీనామా చేయనున్నట్టు శ్రీ తిమ్మారెడ్డి ప్రకటన

అ తర్వాత ఆగస్టు వరకు తాత్కాలిక అధ్యక్షుని ఎన్నుకొనవలసివుంటుందని వ్యవసాయమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 14—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి తాను ఒక నెల రోజులలో రాజీనామా చేయనున్నట్టు వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నే డిక్కడ తెలియజేశారు

తాను పదవీ విరమణ చేసిన వెంటనే ప్రదేశ్ కాంగ్రెసుకు తాత్కాలిక అధ్యక్షుని ఎన్నుకొనవలసి వుంటుందని కొత్త అధ్యక్షుని ఎన్నిక వచ్చే ఆగస్టులో జరుగుతుందని శ్రీ తిమ్మారెడ్డి విలేకరులకు చెప్పారు.

ప్రాథమిక సభ్యులను చేర్చించే కార్యక్రమం జూన్ అఖరువరకు కొనసాగగలదని వివిధ స్థాయిలలో సంస్థ ఎన్నికలు జూలై మాసాంతం నుంచి జరుగుతాయని ఆయన అన్నాడు.

అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక నవంబర్‌లో జరగగలదని ఆయన తెలిపాడు.

కాశ్మీర్ తాత్కాలిక గవర్నర్

జమ్మూ, మార్చి 14— జమ్మూ, కాశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ జానకీనాథ్ వజీర్ రేపు తాత్కాలిక గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేస్తాడు.

ఇంతవరకు గవర్నర్‌గావున్న డాక్టర్ కరణ్‌సింగ్ కేంద్ర మంత్రిగా నియమితులైనారు.

లోకంతీరు

"ఏమిటిది, ఎప్పుడూ లేనిది దండ వేస్తున్నారు? నన్ను మంత్రివర్గంలో చేర్చుకోబోతున్నట్టు వర్తమానం ఏదైనా వచ్చిందా?"

నాడు సర్వారీసుందరంగా గలగల నవ్వించిన నాగేష్
నేడు స్టంటిస్టురాజాగా కడుపుబ్బనవ్విస్తాడు!
ట్రెజరీ పాలిడెక్సోన్ నవ్వుతాను
నువ్వే! తప్పక చూడండి!

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
ప్రథమ సంచికలో
పనితాపని
పేర్కొన్నదే తన ఆశయమని, గత 16 సంవత్సరాలుగా మంత్రిగాను, ముఖ్యమంత్రిగాను ఈ ఆశయ సాధనకే తాను కృషి చేశానని ఆయన పేర్కొన్నారు.
అందువల్లనే రాష్ట్ర ప్రజల క్షేమం కోరి తాను పైలొలగుతున్నట్టు గవర్నరుకు శ్రీ సుఖాడియా లేఖ వ్రాశారు.
గవర్నర్ నివేదిక
రాజస్థాన్ అసెంబ్లీని హఠాత్తుగా రద్దుచేసి రాష్ట్రపాలనను కేంద్రం స్వీకరించాలని గవర్నరు సిఫారసు చేసినట్టు తెలుస్తున్నది. కాని రాజస్థాన్ అసెంబ్లీని కొంతకాలంపాటు సస్పెండ్ చేయాలని మాత్రమే కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.
రాజస్థాన్‌లో అల్లర్లు సద్దుమణిగి ప్రశాంత వాతావరణం నెలకొనగానే రాజస్థాన్ ప్రజాస్వామ్య రీతిలో ప్రభుత్వం నెలకొల్పే ఉద్దేశంతో గవర్నరు సూచనకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరించినట్టు పత్రికా వర్గాలనుంచి అందిన వార్తలద్వారా తెలుస్తున్నది.
అసెంబ్లీ కొంతకాలం వరకు మాత్రమే సస్పెండ్ చేయబడినట్టు ఆ వార్తలు తెలుపుతున్నాయి.
రాజస్థాన్‌లో ప్రశాంత పరిస్థితి ఏర్పడగానే ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని తిరిగి ఏర్పాటు చేయడానికి కేంద్రం పై నిర్ణయాన్ని గైకొన్నట్టు తెలియవచ్చింది.
రాష్ట్రంలో కాంగ్రెసు పాలనను కొనసాగనీయరాదని ప్రతిపక్షాలు కంకణం కట్టుకొన్నాయని తెలుపుతూ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా వ్రాసిన లేఖను స్వీకరించిన పిమ్మట గవర్నర్ కేంద్రానికి పైవిధంగా సిఫారసు చేయడం జరిగింది.
కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఇంకేమూడు
(మిగతా 4 వ పేజీలో)
ఈ శీర్షికకు పన్నులు పంపగోరువారు దయచేసి వాటిని ఈ నెల 20 వ తేదీలోగా మా కార్యాలయానికి ఎగుమతి పంపించగా పనవి చేస్తున్నాము.
పత్రికకు ఒకసారి ఈ ప్రశ్నలు, ప్రత్యుత్తరాలను ప్రచురించాలని ప్రస్తుతం భావిస్తున్నాము. ఒక్కొక్కవారి ఒక్కొక్క సమస్యకు మహిళావారి సమాధానాలు చెప్పడానికి మాలో సహకరించాలని ఆశిస్తున్నాము. దీనికి సంబంధించిన ప్రశ్నలు అవసరాన్నిబట్టి అప్పుడప్పుడు చేస్తూ వుంటాము.
ఎడిటర్
ఆంధ్రజ్యోతి, సచిత్ర వారపత్రిక
పోస్టు బాక్సు నంబరు 334
విజయవాడ — 2.

1967 మార్చి 15 బుధవారం
శ్రీ ప భవనామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ చవితి
తిథి : సా॥ 4-36 భరణి పూర్తి
వర్జ్యం : సా॥ 4-15 నుంచి 6-00 వరకు

• • •

1967 మార్చి 16 గురువారం
శ్రీ ప భవనామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ పంచమి
పంచమి సా॥ 6-06 భరణి ఉ॥ 7-54
వర్జ్యం : ఉ॥ 8-50 నుంచి 10-34 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

రాజస్థాన్ సమస్య

రాజస్థాన్ రాష్ట్రపతి పాలన క్రిందికి పోతున్నది ప్రస్తుత పరిస్థితిలో ఆ రాష్ట్రం సమస్యను ఇంతకంటె ఉత్తమ పరిష్కారం కష్టమే కావచ్చు.

కాంగ్రెసుకు రాజస్థాన్‌లో మెజారిటీ లేదు ఉన్న పార్టీలన్నిటిలోకి హెచ్చు సానాలను మాత్రమే అది సంపాదించ గలిగింది అయినప్పుడు అది మిగ్గకుండవలసింది ఆ విధంగా చేయక కొందరు ఇండిపెండెంట్లను కలుపుకుని కాంగ్రెసు తనకు అసెంబ్లీలో మెజారిటీ వున్నట్టు కనపరిచి మంత్రివర్గ నిర్మాణానికి ముందుకు వచ్చింది ఈ పరిస్థితిలో గవర్నర్ శ్రీ సంపూర్ణానంద్ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాను మంత్రివర్గం నిర్మించవలసిందిగా ఆహ్వానించడంలో పెద్దగా అనౌచిత్యం లేదేమో

ఇది మిగతా పార్టీలకు కష్టం కలిగించినట్లు తెలిసిన తర్వాతనైనా శ్రీ సుఖాడియా తన మంత్రివర్గ నిర్మాణ ప్రయత్నాలను పదిచి పెట్టి వుండ వలసింది. కాని, ఆయన పట్టుదల వహించడంతో రాష్ట్రంలో పెద్ద పెటున అలజడి ప్రారంభమైంది దీని ఫలితంగా పోలీసు కాల్పులలో తొమ్మిదిమంది మరణించడం, మరి పెక్కుమంది తీవ్రగాయాలకు లోనుకావడం జరిగింది. రాష్ట్రంలో అస్తిమిత పరిస్థితి ఏర్పడింది.

కాంగ్రెసు, తన పట్టుదలను నెగ్గించుకొనడానికి శ్రీ సుఖాడియా మంత్రివర్గాన్ని నిర్మించినప్పటికీ ప్రభుత్వం సవ్యంగా, సమర్థంగా జరుగుతుందని ఆశించగలమా? ఇండిపెండెంట్లను కలుపుకున్నప్పటికి కాంగ్రెసు పార్టీకి అసెంబ్లీలో వుండబోయే మెజారిటీ లెక్కలోకి తీసుకోవలసినది రెండు ప్రతిపక్షాల సంఖ్యాబలం తక్కువ అనగా వేయవలసింది కాదు. అవి ఎట్టి పరిస్థితులనైనా సరే కాంగ్రెసు ప్రభుత్వాన్ని కూలదోసి తీరాలనే కృతనిశ్చయతో వున్నాయి అయినప్పుడు శాసనసభలో వ్యవహారాలు ఉద్రేకరహితంగా జరిగిపోగలవని ఆశించగలమా? కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలకు అత్యధిక సంఖ్యాబలం వున్న కాలంలో సయితం పార్లమెంటులో నేమి రాష్ట్ర శాసనసభలలో నేమి ఎన్నో ఉద్రిక్త సంఘటనలు వాటిల్లడం ఇంతకు పూర్వం మనం మెరిగిందే ఇప్పుడు అటువంటి మెజారిటీ లేని పరిస్థితిలో జస్థాన్ శాసనసభలో ప్రశాంతంగా కార్యక్రమాలు కొనసాగే అవకాశం మరింత సన్నగిలి పోలేదా?

శాసనసభలోనే కాదు వెలుపలకూడా. కడచిన పది పన్నెండు రోజులలో జరిగిన సంఘటనలను పోలినవాటినే పునరావృత్తం చేయడానికి ప్రతిపక్షాలు పూనుకుంటే పరిస్థితులు మరింతగా విషమించి పుండేవి కావా? వీటి నన్నిటిని ఆలోచించుకున్న మీదటనే శ్రీ సుఖాడియా మంత్రివర్గ నిర్మాణ బాధ్యతను వదలుకున్నారు రాజస్థాన్‌లో ప్రస్తుతం ఏర్పడిన ఉద్రిక్త వాతావరణంలో ఏ ప్రభుత్వం ఏర్పడినా సవ్యంగా కొనసాగే ఎత్తు కనిపించలేదు

ఈ కారణ చేతనే కేంద్రంలో కొత్త క్యాబినెట్ ఏర్పడి ఏర్పడగానే మొదటి చర్యగా రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టడానికి నిర్ణయం జరిగింది రాష్ట్ర శాసనసభను రద్దు యేలేదు; దాన్ని సస్పెన్షన్‌లో వుంచారు. దీనికి ఒక కారణం—త్వరలో జరిగే రాష్ట్రపతి ఎన్నికలో శాసనసభ్యుల పాల్గొనే అవకాశమివ్వడమేనని హోం మంత్రి శ్రీ చవాన్ ప్రకటించారు ఇది సవివేకమైన నిర్ణయంగానే తోస్తున్నది

రాజస్థాన్ రాష్ట్రపతి పాలన ఎన్నాళ్లు కొనసాగేది తెలియదు పరిస్థితులు కుదుటపడిన తర్వాత గైకొనవలసిన నిర్ణయమిది అప్పటి పరిస్థితినిబట్టి, మరి గత్యంతరం లేని పక్షంలో తిరిగి ఎన్నికలు జరిపించవలసిన అవసరం కూడా కలగవచ్చు

ఏమైనా, రాష్ట్రపతి పాలనతో ఆవసరం కల్పించిన బాధ్యతను కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ సుఖాడియా తోసిపుచ్చుటకు, కాంగ్రెసేతర పక్షాలు కూడా పంచుకోవాలి మంత్రివర్గ నిర్మాణానికి శ్రీ సుఖాడియా తొందరపడటం పొరపాటే ఆ అవకాశాన్ని ఆయన మొదటనే కాంగ్రెసేతర పక్షాలకు ఇచ్చివుండవలసింది ఆ విధంగా జరగనప్పుడు, తమకే అధిక సంఖ్యాబలం కలదని చెప్పుకుంటున్న కాంగ్రెసేతర పక్షాలు శాసనసభ సమావేశమయ్యే వరకు వేచివుండి తమ బలాబలాలను పరీక్షకు పెట్టివుం వలసింది ఇది నాయసమ్మతంగా, రాజ్యాంగ విహితంగా వుండేది కాని అవి అనాలోచితంగా, చట్టబద్ధంకాని మార్గాలద్వారా గవర్నరు చర్యపట్ల అసమ్మతిని వ్యక్తం చేయడం, రాష్ట్రంలో కల్లోలం ఏర్పడడం జరిగింది ఇదే రాష్ట్రపతి పాలనకు, శాసనసభ సస్పెన్షన్‌కు దారితీసింది ఇప్పటికైనా ప్రజాస్వామిక పరిపాలన త్వరలో తిరిగి ఏర్పడడానికి వీలైనవిధంగా ప్రవర్తించడం రాజస్థాన్‌లో అన్ని రాజకీయ పక్షాల కర్తవ్యం

పోస్టల్ రేట్లు

మన దేశంలో పోస్టల్ రేట్ల చరిత్ర విచిత్రమైంది ధరల పెరుగుదల చరిత్రను, రూపాయి విలువ పతనం చరిత్రను దానిలో కొంతవరకు చూడవచ్చు

కార్డు ఒకప్పుడు కానీ ఖరీదు వుండేది తర్వాత అది రెండు కానులు. మూడు కానులు అయింది ఇప్పుడు అది ఆరు పైసలు— అంటే పూర్వపు అణా—అయింది

కవరు ఖరీదు మరీ పెరిగింది ఒకప్పుడది అర్ధణా తర్వాత అణా అది పెరిగి పెరిగి ఇప్పుడు పదిహేను పైసల (పూర్వపు రెండణాలన్నర) వద నిలబడింది

కార్డు ఖరీదు నాలుగురెట్లు పెరగగా, కవరు ధర ఆయిదు రెట్లు పెరిగింది నిజానికి ఈ పెరుగుదలలో మన ధరల విజృంభణ పూర్తిగా ప్రతిబింబించడంలేదు ఎన్నో నిత్య వినియోగవస్తువుల ధరలు ఇంతకంటె చక్కువ రేటున పెరిగిపోయాయి తపాలాశాఖ ప్రభుత్వాధీనంలోనిది కావడం, కార్డులను, కవర్లను ఎంత సామాన్యులకైనా అందుబాటులో వుంచవలసిన అగత్యం వుండడం వాటి ధరలను మిగతా వస్తువుల ధరలవలె కాక నెమ్మది నెమ్మదిపై పెంచడానికి కారణమైంది

ముఖ్యంగా కార్డు పేద్ర జలకు హెచ్చుగా వినియోగపడే సమాచార సాధనం దాని ఖరీదు ఇప్పటికే హెచ్చుగా వున్నది ఒక్క పైసను పెంచినంత మాత్రాన ప్రజలపై పెద్దగా భారం పడబోదని, ఆ ఒక్క పైసతో తపాలా శాఖకు తగు ఆదాయం రాగలదని తనకు తాను సమాధానం చెప్పుకుని ప్రభుత్వం కార్డు ఖరీదును ఆరు పైసలకు పెంచింది

కాగా, కార్డు వెలను తదితమైన పోస్టల్ రేట్లను మరికొంచెం పెంచాలని తంతి, తపాలా బోర్డు చైర్మన్ సూచించారట ఈ సూచనకు కొత్తగా కమ్యూనికేషన్స్ శాఖ మంత్రిత్వాన్ని స్వీకరించిన డాక్టర్ రామ్ సుభగ్ సింగ్ తోసిపుచ్చడం హర్షించదగు విషయం

పోస్టల్ రేట్లను పెంచరాదని, ముఖ్యంగా కార్డు విషయంలో దాని ధరను ఎటూకాకుండా ఆరు పైసలుగా రియించడం అర్థంలేనిదని, దెసిమల్ పద్ధతి లెక్కలకు వీలుగా అయిదు పైసలకు తగ్గించడం మంచిదని డాక్టర్ సింగ్ సమాధాని మిచ్చారు ఒక పైసను తగ్గించినంతలో పెద్ద తేడా రాబోదని కూడా ఆయన అంటున్నారు

ఈ ఉదార వైఖరిని అవలంబించినందుకు సంతోషించవలసిందే కడచిన ఇరువదేళ్లుగా ధరలు అనేక విధాలుగా పెరిగిపోయాయి ప్రభుత్వ నిర్వహణ వ్యయం ఎన్నోరెట్లు పెరిగిపోయింది ఈ భారమంతా ప్రజలపై, హెచ్చుగా పేదవర్గాలపై పడుతున్నది పెరిగిన ధరలు తగ్గుముఖం పట్టే జాడ ఎక్కడా గోచరించడం లేదు తగ్గకపోతేమానె. ధరలు ఇంకా పెరగకుండా వుంటే బాగుండునని ప్రజలు భావిస్తున్న తరుణంలో, కనీసం ఒక్క వస్తువు—ఒక్క పోస్టుకార్డు ఖరీదు—ఒక్క పైస తగ్గడమైనా జరిగితే అది హర్షించదగు సూచనేకాదా?

పోస్టల్ రేట్లలోనే కాదు, ఇంకా పలు రకాలుగా, వివిధవర్గాలమీద పడుతున్న పన్నుల భారాన్ని తగ్గించడానికి, ధరల పెరుగుదలను అరికట్టడానికి, దవ్యోల్బణ సమస్యను పరిష్కరించడానికి కొత్త ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశించవచ్చునా?

రాజస్థాన్ సమస్య- రాజ్యాంగంలో స్థితి

కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు ఓడిపోవడంవల్ల ఏర్పడిన సమస్యలలో మొదటిదాన్ని రాజస్థాన్ గవర్నర్ పరిష్కారించాడని కొందరు భావించారు. 188 మంది సభ్యులుగల అసెంబ్లీలో ఏపార్టీకి పూర్తి మెజారిటీరానప్పుడు ఆయన అన్ని పార్టీలలోను పెద్ద పార్టీ అయిన కాంగ్రెసును (88 స్థానాలు) మంత్రివర్గ నిర్మాణానికి ఆహ్వానించారు.

ఈ వివరాన్ని గవర్నర్ ముందుగానే చెబితే, ఇంత గొడవ జరిగివుండేదికాదు. అప్పుడు ఈ సమస్య న్యాయశాస్త్ర నిపుణుల చర్చావరకే పరిమితమై వుండేది. ఇందుకు గతంలో కూడా కొన్ని సంప్రదాయాలు వున్నాయి. అని అంటుంటె పెద్ద పార్టీని ఆహ్వానించడం గతంలో 1952 లో మద్రాసులో జరిగింది అయితే ఇందుకు విరుద్ధంగా 1965లో కేరళలో జరిగింది. పోతే కాంగ్రెసు పెద్దపార్టీగా వచ్చినప్పటికీ, బెంగాల్, బీహార్‌లలో గవర్నర్లు కాంగ్రెసేతర పక్షాల సంఘటనలనే మంత్రివర్గ నిర్మాణానికి ఆహ్వానించారు.

కాని, రాజస్థాన్‌లో గవర్నర్ త్వరగా ఒక నిర్ణయానికి రాలేకపోయారు. ఈలోగా కాంగ్రెసు, ప్రతిపక్షాలు ఇండిపెండెంట్లతో బేరాలాడ్డానికి అవకాశం కలిగింది. కాంగ్రెసు, ప్రతిపక్షాలు పరస్పర అరోపణలు చేసుకొనడం జరిగింది. దీనికి, కొత్తగా ఎన్నికైన స్వతంత్రపార్టీ శాసనసభ్యులను ఒక గృహంలో నిర్బంధించారని కూడా చెప్పబడుతున్నది.

అయినప్పటికీ, ముగ్గురు స్వతంత్రసభ్యులు, ఒక ఇండిపెండెంట్ కాంగ్రెసువైపు వెళ్ళారని, ఒక కాంగ్రెసు సభ్యుడు స్వతంత్రపార్టీపు వచ్చాడని చెప్పబడుతున్నది కొందరు ఇండిపెండెంట్ సభ్యులపై రెండు వైపులనుంచి అనేకరకాల ఒత్తిడులు రావడం వల్ల వారు ఒకసారి కాంగ్రెసువైపు, మరొకసారి ప్రతిపక్షాలవైపు వున్నట్టు గవర్నర్‌తో చెప్పారు. ఓటిషాని కొరకంగా మారుతున్న ఈ ఇండిపెండెంటు సభ్యుల అభిప్రాయాలను గవర్నర్ పరిగణనలోకి తీసుకోకుండా పెద్ద పార్టీయైన కాంగ్రెసునే మంత్రివర్గ నిర్మాణానికి ఆహ్వానించారు ఎందువల్లనంటే కాంగ్రెసు సంఖ్యాబలం 88 కాగా, ప్రతిపక్షాలన్నింటికి కలిసి 80 సీట్లే వున్నాయి. ఈప్రతిపక్షానికి పైనే అయన కాంగ్రెసును మంత్రివర్గ నిర్మాణానికి ఆహ్వానించారు.

ఇలాంటి పరిస్థితిలో అనుసరించవలసిన విధానాన్ని గురించి రాజ్యాంగంలో నిర్దిష్టంగా ఎలాంటి ఆదేశం లేదు. ఎందువలనంటే, రాజ్యాంగంలో పార్టీలప్రసక్తిలేదు. రాజస్థాన్ గవర్నరు ఇండిపెండెంట్ల అభిప్రాయాన్ని త్రోసిరాజని, పార్టీలను పరిగణనలోకి తీసుకున్నారని ఇలా చేయడానికి ఆయనకు రాజ్యాంగంలో ఎక్కడ అవకాశం లేదని కొందరు అంటున్నారు. రాజ్యాంగం ప్రకారం అసెంబ్లీలో "మెజారిటీ సభ్యుల తోడ్పాటు" వున్న వ్యక్తిని మంత్రి వర్గ నిర్మాణానికి గవర్నర్ ఆహ్వానించాలి. మెజారిటీ సభ్యుల తోడ్పాటు అంటే పూర్తి మెజారిటీ సభ్యులని అర్థం.

ఈ భావ్యం సరైనదని భావిస్తే అసెంబ్లీలో మెజారిటీ సభ్యుల తోడ్పాటుగల వ్యక్తి లభించే

శ్రీ
కాత్యాయన్

వరకు గవర్నర్ నిరీక్షించాలి. అంటే "బేరసారాలు" జరిగి, పూర్తి మెజారిటీ వున్న నాయకుడు దొరికే వరకు గవర్నర్ ఎలాంటి చర్య తీసుకోకూడదు.

ఇప్పుడు రాజస్థాన్‌లోని ప్రతిపక్షాల వాదమిదే. రాజస్థాన్‌లో ఇలాంటి బేరాలకు స్వస్తి చెప్పడానికి కారణమేమిటన్న ప్రశ్న రావచ్చు. ఇలా శాసనసభ్యులను బేరమాడే వస్తువుగా ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధం అంతేగాక రాజ్యాంగం ప్రకారం శాసనసభకు బాధ్యత వహించే మంత్రుల సహాయంతో గవర్నర్ పరిపాలన కొనసాగించాలి. కాగా, గవర్నర్ అందరు అనుకునేటంతటి "ఉత్సవవిగ్రహం" కాదు. ప్రస్తుతం రాజస్థాన్‌లో వున్న పరిస్థితిలో ఏ పార్టీకి, లేదా ఏ వ్యక్తికి హెచ్చుమంది తోడ్పాటు వున్నదో, ఎవరు తన పరిపాలనా నిర్వహణకు వినియోగపడతారో నిర్ణయించుకోనవంలో గవర్నర్ తన పక్షపాతాధి రాన్ని వినియోగించాలి రాజకీయపేత్తలు చేసుకున్న ఒప్పందంపై ఆమోదముద్ర వేయడానికి అయన కేవలం "రబ్బర్ స్టాంపు"కాదు.

మద్రాసు ఉదంతం

ఇందుకు మన దేశంలో నేకాక, బ్రిటన్‌లో కూడా కొన్ని సంప్రదాయాలు వున్నాయి. మన రాజ్యాంగం బ్రిటిష్‌రాజ్యాంగంపైనే ఆధారపడినట్టిదికదా. 1952లో మద్రాసు అసెంబ్లీలో కాంగ్రెసు పెద్ద పార్టీగా వచ్చింది కాని, దానికి పూర్తి మెజారిటీ రాలేదు. అప్పుడు "ఆంధ్రకేసరి" టి. ప్రకాశం ప్రతిపక్షాలన్నింటిని కలిపి యునైటెడ్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేశారు. తనకు మెజారిటీ వున్నదని ఆయన చూపించారు. కాని, గవర్నర్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారిని ప్రభుత్వ నిర్మాణానికి ఆహ్వానించారు. ఎందువల్లనంటే అన్ని పార్టీలలోను అదే ఎక్కువ సంఖ్యాబలంగల పార్టీ. అయితే, ఈసూత్రాన్ని 1965లో కేరళలో పాటించలేదన్నమాట నిజమే. అక్కడ కమ్యూనిస్టుపార్టీ పెద్ద పార్టీగా వచ్చింది. అయితే, అప్పుడు ఎన్నికైన చాలామంది కమ్యూనిస్టులు జెయిళ్ళలో వున్నారు. అందువల్ల వాస్తవంగా ఆ మెజారిటీ సరైనది కాదు.

బ్రిటన్ ఉదాహరణ

ఇంగ్లండ్‌లో ఇటీవలి చరిత్రలో ఇలాంటి పరిస్థితి మూడుసార్లు ఏర్పడింది. 1940లో నెవిలీ చాంబర్లైన్ రాజీనామా చేసినప్పుడు సర్ విన్‌సన్ చర్చిల్‌ను బ్రిటిష్ రాజు ఆహ్వానించాడు. ఆంథోనీ ఈడెన్ రాజీనామా చేసినప్పుడు రాణి బట్లర్‌కు బదులుగా మాక్మిలన్‌ను ఆహ్వానించింది. అలాగే మాక్మిలన్ రాజీనామా చేసినప్పుడు తిరిగి బట్లర్‌కు బదులుగా లార్డ్ హ్యూమ్‌ను ఆహ్వానించింది. అయితే, ఈ మూడు సందర్భాలలోను ఇది ఒకేపార్టీకి సంబంధించిన వ్యవహారమనడం నిజమే. కాని, మంత్రివర్గ నిర్మాణానికి ఆహ్వానించవలసిన వ్యక్తి విషయంలో రాజ్యాంగాధినేతకు వున్న విచక్షణాధికారాని తెలియజేయడానికే ఈ ఉదంతాలను పేర్కొనడం జరిగింది.

ఏమైనా, ఈవివాదం ఇంతటలో ముగియలేదు. మనదేశంలో ఇంకా ద్వంద్వపక్ష ప్రభుత్వ విధానం ఏర్పడలేదు. అంతవరకు ఇప్పటివలె గవర్నర్ విచక్షణాధికారం ప్రదర్శించే పద్ధతి తప్పదు. కాగా, ఈ పరిస్థితిలో మెజారిటీ పార్టీ నాయకుడు మంత్రివర్గ నిర్మాణాన్ని నిర్మించడమో లేకపోతే, రాష్ట్రపతి పాలన ఏర్పడ్డమో తప్ప రాజస్థాన్‌కు గత్యంతరం లేదు. ఇది అటు రాష్ట్ర ఎజెండికి ఇటు ప్రతిపక్షాలకు కూడా క్షేమ సమస్యే

స్టాలిన్ కుమార్తె ఉదంతం - మరికొన్ని విశేషాలు

స్టాలిన్ కుమార్తె స్వెట్లానా ఏలాయనం టి మూడు దేశాల రాజధానులను కలవరపరచిందని "సండే టెలిగ్రాఫ్" త్రికవ్రాసింది. స్వెట్లానా వయస్సు 42 సంవత్సరాలు.

ఈ వ్యవహారాన్ని గురించి రష్యా అధికారులు ఏమీ మాట్లాడడ లేదు మాస్కోలో రేడియోగాని, అక్కడి ఎత్రికలుగాని స్వెట్లానా వవహారాన్ని గురించి ఇంతవరకు ఒక్కమాటకూడా వ్యక్తంచేయ లేదు.

అయితే ఈ వార్త రష్యాలో ప్రాకిందనడం నిస్సందేహం. ఎందువల్లనంటే దిసిసి రష్యాలో ఏకాకిగా, వెలివెయ్యబడినదానివలె వివసించవలసి వచ్చిందని లండన్‌లోని పరిశీలకులు అంటున్నారు.

స్టాలిన్ పీడ : మికొయాన్ కోడలు వ్యాఖ్య

ఉదాహరణకు, రెండు సంవత్సరాల క్రితం మాస్కోలో ఒక చక్కని సంగీత సభ జరిగింది స్వెట్లానాకు సంగీతమంటే చక్కువ చక్కువ కాని, ఆ సభకు వెళ్ళడానికి ఆమెకు టికెట్లు దొరకలేదు అందువల్ల ఆమె రష్యా అధ్యక్షపదవిని నిర్వహించిన మికొయాన్ కోడలుకు టెలిఫోను చేసింది. తనకొక టికెట్టు సంపాదించి పెట్టవలసిందిగా కోరుతూ. కాని తాను ఏమీ చేయకూడదని ఆమె సమాధానమిచ్చింది. అంతేకాక, మికోయాన్ కోడలు టెలిఫోన్‌ను వెంటనే పెటేవేస్తూ "ఈ "స్టాలిన్ పీడ ఇంకా వదిలేలేదని అక్కడివున్న అతిథులతో అన్నదట.

సోవియెట్ యూనియన్ వెలుపల నివసించడానికి స్వెట్లానా చేసుకున్న నిర్ణయం సవ్యమే ప్రజలపై ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తుందో రష్యాకు వెలుపలవున్న వారికి అర్థంకాకపోతే విషయం. స్వెట్లానా పలాయనం సోవియెట్ కమ్యూనిస్టు పార్టీకి గట్టి దెబ్బ. పైగా, రష్యాపవం 60వ వార్షికోత్సవం జరిగే ముందు ఇది జరగడం మరిదెబ్బ.

స్టాలిన్‌ను పరమ దుర్మార్గుడుగా రష్యా కమ్యూనిస్టుపార్టు పేర్కొన్నప్పుడు స్వెట్లానా కిమ్మనలేదని. "సండే టెలిగ్రాఫ్"వ్రాసింది అయితే, స్టాలిన్ ఏమి చేసినా తనకుతానై చేయలేదని ఇప్పటి రష్యన్ నాయకులందరు సమష్టిగా దానికి బాధ్యులని ఆమె అప్పుడప్పుడు అంటూ వుండేదట అంటే అది ఇప్పటి నాయకత్వంపై కూడా దెబ్బ లేయదమన్నమాట.

స్టాలిన్, ఆయన సన్నిహితులు కొందరు లెనిన్ బోధలను కనుగుంచారని, అందువలనే రష్యాలో అప్పుడు అలాంటి పరిస్థితి నెర్పడిందని ఈ పరిస్థితితో కమ్యూనిస్టు పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఇప్పటి నాయకులు అంటారు. కాని, స్వెట్లానా పాశాత్యదేశాలలో తన మనస్సువిప్పి మాట్లాడితే, అప్పుడు ప్రపంచానికి వాస్తవం తెలియగలదు

ఒక ప్రత్యేక రాజకీయ విలేకరి

రష్యాను వుద్దేశించినప్రసారాలలోను, వాయిస్ ఆఫ్ అమెరికా ప్రసారాలలోను ఈ వార్తకు ప్రాముఖ్యత మివ్వబడింది

జనీవాలో స్వెట్లానా 45 రోజు లుండడానికి స్విస్ ప్రభుత్వం అనుమతి నిచ్చింది అయితే, తర్వాత ఏమిటన్నది ఆ ప్రభుత్వం వెల్లడించలేదు. అయితే, ఆమె రాజకీయ ఆశ్రయం కోరలేదట.

ఇదే కనుక లేగడ జరిగివుంటే, అదొక ఎంతో ప్రచారమిచ్చి వుండేదేమని ఇప్పుడు తాము కూడా అయోమయావస్థలో వున్నామని వాషింగ్టన్‌లోని అధికారులు అంటున్నారు. అమెరికాలో ఆమె ఆశ్రయాన్ని కోరినా, రష్యాకు అసంతృప్తి కలిగించడం యిష్టం లేక తాము ఆశ్రయాన్ని యివ్వలేదని అమెరికన్ అధికారులు అంటున్నారు.

నమ్మలేని విషయం

లండన్‌లోని ఒక కథనం ప్రకారం తన పలాయన ప్రయత్నంలో స్వెట్లానా మొదట విఫలమైనదట. ఎందువల్లనంటే, ఆమె స్వెటానా అన్న విషయాన్ని ముందు ఢిల్లీలోని అమెరికన్ రాయబార కార్యాలయ ఉద్యోగులు నమ్మలేకపోయారు.

ఢిల్లీలోని అమెరికన్ రాయబార కార్యాలయంలో ఆమె అకస్మికంగా ప్రత్యక్షమయ్యేసరికి అక్కడి ఉద్యోగులు దిగ్భ్రాంతి చెందారు.

ఆమె ఇటీవల కొన్ని సంవత్సరాలుగా తండ్రి నుంచి ఇందిరా గాంధికి సంక్రమించిన గుణగణాలలో అగ్రగణ్యంగా పేర్కొనదగింది ఎవ్వరితోను సంప్రతించకుండా తనకు తానుగా నిర్ణయానికి వచ్చి వేయడం; ఆయనలో లేని, ఈమెలోవున్న స్వభావం త్వరితంగా నిర్ణయానికి వచ్చివేయడం.

స్వతంత్రప్రవృత్తిలో శ్రీమతి ఇందిరా గాంధి తండ్రికంటె నాలుగాకు చెక్కువ పదివిన్నట్టే కనిపిస్తుంది అందువల్లనే కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నాయకురాలుగా ఎన్నికైన తరువాత కొత్త మంత్రివర్గ నిర్మాణంపై ఆమె కాంగ్రెసు అధ్యక్షుని అసలు సంప్రతించిందా? లేదా అన్న సందేహం ప్రతికా విలేకరులకు కలిగింది. ఈ సందర్భంలో ప్రతికా విలేకరులు వేసిన ప్రశ్నలకు శ్రీ కామరాజ్ చెప్పిన జవాబులు కూడా ఈ అభిప్రాయాన్నే బలపరుస్తున్నాయి

వార్తలలోనివ్యక్తి
శ్రీమతి ఇందిరా గాంధి

రూపాయివిలువ తగ్గింపు సందర్భంలో కూడా ఆమె ఇలాంటి స్వతంత్ర ప్రవృత్తినే ప్రదర్శించింది

ప్రవృత్తిరీత్యా ముదుసుకావ అయిన శ్రీమతిఇందిర రాజకీయ రంగంలోని రగడలకు, ఆగడాలకు ఎంతవరకు బెట్టుకోగలదని చాలామంది సందేహించారు. అయితే, ప్రధాని పదవి స్వీకారానంతరం ఆమె కొన్ని దౌర్బలాలను ప్రదర్శించినా కొన్ని సందర్భాలలో ధైర్య సాహసాలను కూడా ప్రదర్శించిందనే చెప్పాలి ముఖ్యంగా ఎన్నికలప్రచార సభల సందర్భంలో జరిగిన గలభాలను దాటుకుని ఆమె తట్టుకొన్న రీతు పాశాత్య పరిశీలకులకు సయితం ఆశ్చర్యం గొలిపింది ఉదాహరణకు, అయోధ్య జగదూర్‌లో జరిగిన సభలో ఇందిరా గాంధి ప్రసంగిస్తుండగా సభలో ఎంతగా గందరగోళం జరుగుతున్నా, కొందరు ఆమెను అల్లరిచేయాలని ప్రయత్నించినా, ఆమె కొన్ని వందల మంది గలభాను ఎదిరించి, చివరకి అల్లరిచేయ వచ్చిన వారి చల్లగా జారుకునేటట్టు చేయడం, కువేశ్వర్ జహీరంగ సభలో రాళ్ళవర్షం కురుస్తున్న, అధికారులు ప్రసంగాన్ని విరమించమని కోరినా, వెనక్కివచ్చి హెచ్చరికలనీం దిగా అసుయాయులు అర్థించినకుండా తన ఉపన్యాసాన్ని కొనసాగించాలని ఆవేశపడ్డట్టుదల. నిర్భీకత్వం—ఆమె పుడుపులకు తీసిపోదని నిరూపించాయి.

ప్రపంచంలోని పెద్ద ప్రజాస్వామ్యానికి ఒక మహిళ ప్రధాని అయినప్పుడు ఆమె ఎంతవరకు నిలదొక్కుకొనగలదని పెక్కుమంది సందేహించారు కాని, గత సంవత్సరకాలంలో శ్రీమతి ఇందిరాగాంధి కొన్ని పొరపాట్లు చేసినా కొన్ని సందర్భాలలో ఉత్సాహపూరితమైన పరిపాలనా పద్ధతిని ప్రదర్శించినా మొత్తం మీద ఆమె ఇన్నిసమస్యలు ఇన్ని చిక్కులు వున్న ఇంతబహుళ్యమైన దేశానికి ప్రధాని బాధ్యతను దాకచక్యంతోనే నిర్వహించిందని చెప్పాలి

శ్రీమతి ఇందిరలో స్వతంత్ర ప్రవృత్తి పెరగడానికి ఆమె తండ్రి హెచ్చుగా దోహదంచేశారు, చిన్నప్పటినుంచి ఆమె ఇష్టానిష్టాలను అయన గౌరవిస్తూ వచ్చారు.

శ్రీమతి గాంధి కాంగ్రెసు అధ్యక్షురాలుగా వున్నప్పుడు ఆమెతండ్రి ప్రధాన మంత్రి. నిజంగా ఇది చరిత్రలో అపూర్వమైన విషయం, అయితే, అనేక విషయాలలో ఆమె తండ్రిలో విభేదించింది. ముఖ్యంగా కేరళలోని కమ్యూనిస్టు ప్రభుత్వం రద్దు, బొంబాయి రాష్ట్ర విభజన జరిగడానికి ఆమె ఒత్తిడే కారణమని చెప్పాలి.

49 సంవత్సరాల వయస్సుగల శ్రీమతి ఇందిరకు ప్రభుత్వ నిర్వహణకు వలసిన శక్తిసామర్థ్యాలు, ఉత్సాహం వున్నాయి, లోగడ వచ్చిన ప్రధాని లిదరికంటె ఆమె చిన్నది.

అయితే, ఇందిరలో వున్న రెండు ముఖ్య గుణాలు - తీవ్రమైన పట్టుదల, స్వతంత్ర ప్రవృత్తి - ఉపప్రధాని శ్రీ మురార్జీలో కూడా వున్నాయి మరి ఇచ్చిపుచ్చుకునే స్వభావం తక్కువైన వారిద్దరి మధ్య ఎంతవరకు పొసగుతుందనేది కాలమే నిర్ణయించాలి.

—టి

పెత్తందారు "కుర్రతనపు చేష్ట"



ఇందిరమంత్రివర్గానికి కాంగ్రెసేతర ముఖ్యమంత్రుల అభినందన

కలకత్తా, మార్చి 14 — కేంద్ర మంత్రివర్గ నిర్మాణంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ తమ సంతృప్తిని వెల్లడించారు.

"నిజంగా ఈ మంత్రివర్గం చాలాదాగుంది" అని ఆయన అన్నారు

శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానిగాఎన్నికైనందుకు ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ శుభాకాంక్షలు అందజేశారు.

సమర్థవంతమైన మీనాయకత్వంలో ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థ సువ్యవస్థితంగా పని చేయగలదని ఆశిస్తున్నాను. అత్యంత క్లిష్టతరమైన జాతీయ సమస్యల పరిష్కారంలో కేంద్రం రాష్ట్రాలమధ్య పరస్పర సహకారం పెంపొందగలదని ఆయన అన్నారు. అమె నాయకత్వాన వెనుకబడిన రాష్ట్రాలు, ముఖ్యంగా ఒరిస్సాలాంటి రాష్ట్రానికి కేంద్రంనుంచి ప్రత్యేక సహాయం లభించగలదనే ఆశాభావాన్ని శ్రీ సింగ్‌దేవ్ వెలిబుచ్చారు.

ఉప ప్రధానమంత్రి శ్రీ మురార్జీదేశాయ్‌కి కూడా అయన ఇటువంటిదేమరొక సందేశం పంపించారు.

కేరళ కాంగ్రెసు సంతృప్తి

ప్రధానిగా శ్రీమతి ఇందిరా గాంధి ఏకగ్రీవ ఎన్నికపట్ల కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం సంతృప్తిని వెల్లడించింది.

కూడిన మంత్రివర్గ లోక్ శ్రీ పి.గోవిందమీనన్‌ను తీసుకున్నందుకు కూడా శ్రీమతి గాంధికి ఈ కార్యవర్గం అభినందన తెలిపింది.

డాక్టర్ కూపర్

రెండవసారి ప్రధానిగా ఎన్నికైనందుకు శ్రీమతి ఇందిరా గాంధికి ఇండియా వ్యాపారుల సంఘపు అధ్యక్షుడు డాక్టర్ ఆర్. కూపర్ అభినందన తెలిపారు

"సమర్థవంతమైన మీ నాయకత్వాన ఏర్పడిన కొత్త మంత్రివర్గానికి భారత వ్యాపారమండలి తరపున నా హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేస్తున్నాను.

ఉప ప్రధానమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్‌కి కూడ డాక్టర్ కూపర్ ఒక సందేశం పంపారు.

పరిపక్వ

రాజస్థాన్‌లో రాష్ట్రపతి పరిపాలన: చావన్ ప్రకటన

కేంద్ర క్యాబినెట్ తొలి సమావేశంలో నిర్ణయం

రాష్ట్రపతి ఎన్నికల దృష్ట్యా అసెంబ్లీని రద్దు చేయడంలేదని హోం మంత్రి వివరణ

సమితి కార్యదర్శి ఉథాంట్ 11వ తేదీన ఇండియా రాక

మరి నాలుగుఆసియా దేశాలలో కూడా పర్యటించగలరట

న్యూయార్క్, మార్చి 14— అయిదు ఆసియా దేశాలలో పర్యటించే నిమిత్తం సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఏప్రిల్ నాలుగవ తేదీన ఇక్కడ నుంచి బయలుదేరవస్తున్నట్టు నే డిక్కడ ప్రకటించారు.

సింహళం, ఇండియా, నేపాల్ ఆఫ్ఘనిస్థాన్ పాకిస్తాన్ ప్రభుత్వ నాయకులను ఉథాంట్ కలుసుకొని పరస్పర సహకారం విషయమై చర్చింపగలరని ఆ ప్రకటన పేర్కొన్నది.

వియత్నాం సమస్యగురించి ప్రధానంగా చర్చింపబడగలదని భావింపబడుతున్నది.

ఆసియా పర్యటనకు వెడుతూ మధ్యలో జినీవాలో ఉథాంట్ ఆగుతారు. సమన్వయ విషయాల పరిపాలనా కమిటి వార్షిక సమావేశానికి ఆయన హాజరౌతారు.

ఏప్రిల్ ఎనిమిదినుంచి 10వ తేదీ వరకు ఆయన కొలంబోలో వుంటారు. తరువాత 13వ తేదీవరకు న్యూఢిల్లీలో వుంటారు. గత సెప్టెంబరు నెలలో ఆయనకు ఆహూతరింపబడిన జవహర్‌లాల్ శాంతి బహుమానాన్ని ఢిల్లీలో ఉథాంట్ స్వీకరిస్తారు.

13 నుంచి 15 వరకు బట్టు డూలోను, 16 నుంచి 18 వరకు కాబూల్‌లోను, 18 నుంచి 19 వరకు రావల్పిండిలోను ఉథాంట్ వుంటారు. 21వ తేదీన న్యూయార్క్ తిరిగి రావాలని ఉథాంట్ సంకల్పం.

అయిదు ప్రభుత్వాల ఆహ్వానంపై ఉథాంట్ ఆయా దేశాలలో పర్యటింప నిర్ణయించారు.

హైమ బెర్లిన్ నిటి పార్లమెంటుకు నేడు జరిగిన ఎన్నికలలో సోషల్ డెమోక్రాటిక్ పార్టీ పూర్తి మెజారిటీ సాధించింది. అయితే మెజారిటీ ఓటర్లలో అది అయిదు శాతాన్ని కోల్పోయింది.

రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లినందువల్ల చర్య గైకొన్నట్టు వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 13—

రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెడుతూ ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ నే డొక ఉత్తర్వుపై సంతకం చేశారు కొత్తగా ఎన్నికైన రాజస్థాన్ శాసనసభను మాత్రం రద్దు చేయలేదు కొత్త మంత్రివర్గం తొలి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం గైకొన్నట్టు హోం మంత్రి శ్రీ చావన్ చెప్పారు.

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి అధ్వాన్నంగా వున్నందువల్ల మంత్రి వర్గాన్ని ఏర్పాటుచేసే బాధ్యతను తాను స్వీకరింప జాలనని కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నాయకుడు శ్రీ సుఖాడియా స్పష్టం చేసిన దృష్ట్యా కేంద్ర మంత్రివర్గం పై నిర్ణయం గైకొన్నది.

రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టే ప్రకటనపై ప్రెసిడెంట్ సంతకంచేసినట్టు హోంమంత్రి శ్రీ వై. బి. చావన్ నేటి రాత్రి ఇక్కడ ప్రకటించారు.

రాజస్థాన్ వ్యవహారాలను గురించి కొత్త మంత్రివర్గం నేటిసాయంత్రం చర్చించినట్టు శ్రీ చావన్ తెలియజేశారు.

రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలని నిర్ణయం గైకొనడానికి దారితీసిన కారణాలేమిటి అని ప్రశ్నించగా రాష్ట్ర అసెంబ్లీలో తనకు మెజారిటీ వున్నప్పటికి రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొనివున్న పరిస్థితులను దృష్టిలో వుంచుకొనాలని పేర్కొంటూ శ్రీ సుఖాడియా కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాశారని శ్రీ చావన్ చెప్పారు.

గత పది రోజులుగా ప్రతిపక్షాలు సృష్టించిన పరిస్థితులవల్ల రాష్ట్రంలో అశాంతి నెలకొనడానికి, ఈ పరిస్థితులలో తాను ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయజాలనని రాష్ట్ర గవర్నర్‌కు శ్రీ సుఖాడియా స్పష్టంచేశారని కూడా శ్రీ చావన్ పేర్కొన్నారు.

గత ఎనిమిది రోజులుగా ప్రతిపక్షాలవారు అల్లర్లు చేస్తున్న ఫలితంగా తొమ్మిది మంది మరణించారు. పోలీసు ఉద్యోగులు, పోలీసులతో సహా పలువురు గాయపడినారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌తో సహా ఈ అల్లర్లలో 150 మంది గాయపడినట్టు శ్రీ చావన్ తెలియజేశారు.

గవర్నర్ నుంచి వచ్చిన వర్తమానం మేరకు రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలని నిర్ణయం గైకొన్నట్టు శ్రీ చావన్ వివరించారు.

రాష్ట్రపతి పాలనా కాలంలో అసెంబ్లీని పూర్తిగా రద్దుచేయడం లేదని, మామూలు పరిస్థితులు నెలకొనే వరకు అసెంబ్లీ సస్పెన్షన్‌లో వుంటుందని శ్రీ చావన్ వివరించారు.

ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశం ప్రతిపక్షాలకు ఎందుకివ్వలేదు అని ఒక విలేకరి ప్రశ్నించగా మెజారిటీ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి వీలుకాని పరిస్థితులను కల్పించినందు మాత్రాన ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా ప్రతిపక్షాలను ఆహ్వానించజాలమని అన్నారు.

అసెంబ్లీని రద్దుచేసి వెంటనే ఎన్నికలు జరపక పోవడానికి కారణం, రాష్ట్రపతి ఎన్నికలు మే లో జరగవలసి వున్నవని. రాజస్థాన్ అసెంబ్లీ సభ్యులు ఎన్నికలలో పాల్గొనకుండా చేయడం అభిలషణీయం కాదని ఆయన అన్నారు.

రాజ్యాంగంలోని 54 వ అధికరణను అనుసరించి శాసనసభ పనిచేయకపోయిన రాష్ట్రపతి ఎన్నికలలో అసెంబ్లీ సభ్యులు పాల్గొనవచ్చునని శ్రీ చావన్ అన్నారు.

మహారాణి గాయత్రీదేవి లేదా మరొక వ్యక్తి సిఫారసుల వల్ల రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టలేదని శ్రీ చావన్ స్పష్టం చేశారు.

రాజస్థాన్ అసెంబ్లీ రద్దు

రాష్ట్రపతి ఉత్తర్వు క్రింద రాజస్థాన్ అసెంబ్లీని సస్పెండ్ చేశారు

అయితే అసెంబ్లీని ఎంతకాలం సస్పెండ్ చేసినదీ ఆ ప్రకటనలో వివరించలేదు.

భారత రాజ్యాంగం క్రింద శాసనసభను మొదటిసారి ఆరు మాసాలవరకు సస్పెండ్ చేయవచ్చునని శ్రీ చావన్ పత్రికలవారితో చెప్పారు.

దీన్ని మూడేళ్ళవరకు పొడిగించవచ్చునని కూడా ఆయన వివరించారు.

రాష్ట్రపతి ప్రకటన రేపు విడుదల కాగలదని చావన్ వెల్లడించారు.

మహారాణి గాయత్రీదేవి విమర్శ

జైపూర్, మార్చి 13— రాజస్థాన్‌లో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టడం "పూర్తి తప్పు" అని స్వతంత్ర పార్టీ నాయకురాలు మహారాణి గాయత్రీదేవి నేడిక్కడ వ్యాఖ్యానించారు.

శ్రీ సుఖాడియా మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలని పక్షంలో 183 మంది సభ్యులుగల రాష్ట్ర శాసనసభలో తమకు 92 మంది గలరని. తాము మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయగలమని చెప్పారు

శ్రీ డాంగే విమర్శ

రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టడం రాజ్యాంగ విరుద్ధమని మితవాద కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే విమర్శించాడు.

మంత్రివర్గం ఏర్పాటు చేయడానికి ప్రతిపక్షాలకు అవకాశం ఇచ్చి ఉండవలసినదని కూడా శ్రీ డాంగే పేర్కొన్నారు.



పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ నాయకుని ఎన్నిక విషయంలో ప్రముఖపాత్ర వహించిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి పి మిశ్రా

పార్లమెంటు సమావేశ కార్యక్రమం

మార్చి 18 వ తేదీన రాష్ట్రపతి ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 13— వచ్చే పార్లమెంటు సమావేశ కార్యక్రమానికి ప్రభుత్వం తుదిరూపమిచినట్టు తెలుస్తున్నది మార్చి 18 వ తేదీన ఉభయసభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగిస్తారు.

రెండు సభలు ఏప్రిల్ ఏడవ తేదీవరకు సమావేశాలుజరుపుతాయి. మార్చి 20వ తేదీన రాజ్యసభలోను, 31వ తేదీన లోకసభలోను రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ ప్రారంభమవుతుంది.

మొదటిరోజున స్థం సేకరణ, ఇనిబోత్సవాలు, అదనపు డ్యూటీలు, ప్రజా ప్రాతినిధ్య చట్టం సవరణలు సంబంధించిన మూడు అర్డినెన్సుల స్థానంలో బిల్లులను ప్రవేశపెట్టవలసి వున్నది.

మార్చి 18, ఏప్రిల్ ఏడవ తేదీల మధ్య మార్చి 19, 21, 24, 26, ఏప్రిల్ ఒకటి రెండు తేదీలలో సమావేశాలు వుండవు.

ఉభయ సభలను మార్చి 25 వ తేదీన హోలీనాడు సమావేశం కావాలని కోరే ప్రతిపాదన కూడా కలదు. సమావేశం జరగకపోయిన పక్షంలో తరువాత రోజులలో జరిగే కార్యక్రమాలలో మార్పు వుంటుంది.

మార్చి 20వ తేదీన ఉభయ సభలలోను రైల్వే, గోవా బడ్జెట్టులను ప్రవేశపెడతారు.

ఆ రోజున లోకసభలో స్థం సేకరణ అర్డినెన్సు స్థానంలో బిల్లు ప్రవేశపెట్టే విషయమై పరిశీలన కూడా వుంటుంది.

మార్చి 24 వ తేదీన "గుడ్ ఫ్రైడే" వచ్చినందున, గురువారం మార్చి 23 వ తేదీన అనధికార తీర్మానాలపై చర్చ జరుగుతుంది. అయితే నోటీసు వ్యవధి లేనందున, ఎలాటి బిల్లుకు అవకాశంలేదు కనుక పూర్తి కాలాన్ని ప్రభుత్వ కార్యకలాపాలకే వినియోగించడం జరుగుతుంది.

రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు ప్రధాని ఏప్రిల్ ఆరవ తేదీన సమాధానం చెప్పవచ్చు.

లోకసభ తాత్కాలిక స్పీకర్‌గా సేఠ్ గోవిందదాస్ నియామకం

న్యూఢిల్లీ, మార్చి 13— లోకసభ సమావేశం 16వ తేదీ ప్రారంభమైన తర్వాత కొత్త స్పీకర్‌ను ఎన్నుకొనేవరకు సేఠ్ గోవిందదాస్‌ను రాష్ట్రపతి స్పీకర్‌గా నియమించారు.

శ్రీ కోయిరెంగ్‌సింగ్

మణిపూర్ కాంగ్రెసుపార్టీ నాయకునిగా ఎన్నిక

ఇంఫాల్, మార్చి 13— మణిపూర్ కాంగ్రెసు లెజిస్లేటర్‌పార్టీ నాయకుడుగా ముఖ్యమంత్రి కోయిరెంగ్‌సింగ్ నేడు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఇది ఇలావుండగా మణిపూర్ ప్రాంతీయ కాంగ్రెసుకార్యవర్గంసమావేశం మణిపూర్‌లో ఎన్నికల ఫలితాలను గురించి చర్చించింది.

మణిపూర్ కొత్త శాసనసభ 20వ తేదీన సమావేశమౌతుంది.

క్రికెట్ క్రీడాకారుడు ఫ్రాంక్ వోరెల్ మృతి

లండన్, మార్చి 13— ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు సర్ ఫ్రాంక్ వోరెల్ నేడు కింగ్ స్టన్‌లో మరణించారు. ఈ విషయం నిజమేనని హైకమిషన్ ప్రతినిధి నేటి రాత్రి తెలియజేశారు.

చాలీస్‌గావ్ (మహారాష్ట్ర) మార్చి 13— మధ్యప్రదేశ్ మాజీ గవర్నర్ శ్రీ హెచ్. వి. పాటస్కర్ సతీమణి శ్రీమతి అన్నపూర్ణాబాయ్ పాటస్కర్ నిన్న ఇక్కడ మరణించారు.

'నేను దిగ్భ్రాంతి చెందాను'

విద్యా మంత్రిగా నియమితులైన డాక్టర్ త్రిగుణసేన్ ప్రకటన

వారణాసి, మార్చి—13"నేను దిగ్భ్రాంతి చెందాను. ఈ దశలో కొత్త పదవిని నేను ఎలా స్వీకరించగలను" అని డాక్టర్ త్రిగుణసేన్ తనను కేంద్ర విద్యామంత్రిగా ఏర్పాటు చేసిన విషయాన్ని తెలియజేయగా చెప్పారు.

ఆయన ఏ. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ, "నాకిప్పుడు చేతి నిండా పని వున్నది. దానిని అర్ధంతరంగా మధ్యలో ఎలా వదిలిపెట్టాలి" అని అన్నారు.

తాను కొన్ని కొత్త పథకాలను చేపట్టానని, అందువల్ల తన చేతో బాధగా వున్నదని "నేనిప్పుడే వాస్తవంగా కార్యక్రమాలలో నిమగ్నుడనయ్యాను" అని ఆయన వివరించారు.

తనకు ముందుగా తెలియజేయడంగాని, తనతో సంప్రతింపడంగాని జరగలేదని డాక్టర్ సేన్ వెల్లడించారు.

అధ్యాపక వర్గాలలో హర్షం

కలకత్తా, మార్చి 13— విద్యా మంత్రిగా డాక్టర్ త్రిగుణసేన్ నియామకానికి ఇక్కడ అధ్యాపక వర్గాలలో హర్షం వెల్లడైంది.

అఖిల భారత యూనివర్సిటీ, కాలేజి అధ్యాపక సంఘం డాక్టర్ సేన్‌కు అభినందించింది.

అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయుల ఫెడరేషన్ అధ్యక్షుడు సత్యప్రియరాయ్ "సంతోషకరమైనవార్త" అన్నారు.

డి. ఎస్. రెడ్డి హర్షం

హైదరాబాద్, మార్చి 13— కేంద్ర విద్యా మంత్రిగా శ్రీ త్రిగుణసేన్ నియామకంపట్ల ఇంటర్ యూనివర్సిటీ బోర్డు చైర్మన్, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ డి.ఎస్. రెడ్డి హర్షం ప్రకటించారు.

"నా అనుభవంలో మొట్ట మొదటిసారిగా, ఒక పద్మవిభూషణుడు వర్తించే సంపూర్ణ అర్హతలు కలిగిన వ్యక్తిని నియమించడం జరిగింది" అని ఆయన అన్నారు.

దక్షిణ భారతదేశం నుంచి వచ్చిన అనేక వేలమంది యాత్రికులు తిరువళూరులో 12వ తేదీన శనేశ్వరుని గురించి ప్రార్థనలు జరిపారు.

ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెసు మంత్రివర్గ ప్రమాణస్వీకారం

సి. బి. గుప్తా నాయకత్వాన ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వంలో పదముగ్గురికి స్థానం

లక్నో, మార్చి 13—

శ్రీ సి బి గుప్తా నాయకత్వాన 13 మంది సభ్యులగల యు పి మంత్రివర్గం నే డిక్కడ పదవీ ప్రమాణ స్వీకారం చేసింది.

పదవినుంచి రమించిన శ్రీపతి సుచేతా కృపలానీ మంత్రివర్గంకన్నా కొత్త మంత్రి వర్గంలో నలుగురు మంత్రులు తక్కువగా వున్నారు.

కొత్త మంత్రివర్గంలో కొత్తగాఅయిదుగురు నియమించబడ్డారు. పాత మంత్రివర్గంలోని నలుగురిని కొత్త మంత్రివర్గంలోకి తీసుకొనలేదు. వారు శ్రీ యుతులు హుకుంసింగ్, చరణ్‌సింగ్, గిరిధరలాల్, జడ్. పి. రావత్.

పాత మంత్రివర్గంలోని ముజఫర్‌హుసేన్, రామమూర్తి, జనారసీ దాస్, జెండా సింగ్, డాక్టర్ సీతారామ్ లకు కొత్త మంత్రి వర్గంలో స్థానం లభించింది.

నేడు డిప్యూటీ మంత్రులుగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ రామ్ నారాయణ్ పాండే, శ్రీ ఎస్. బి. గుప్తాలు పాత మంత్రివర్గంలో కూడా అదే శాఖలను నిర్వహించారు.

శ్రీయుతులు పూర్ణసింగ్, గోవింద్ సహాయ్, హెచ్. ఎస్. బహుగుణ లక్ష్మీ రాఘవన్ ఆచార్యలకు కొత్తగా మంత్రి పదవు లివ్వడం జరిగింది.

గవర్నర్ శ్రీ విశ్వనాథదాస్ మంత్రివర్గం సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా జరిగిన ఈ ఉత్సవానికి పలువురు ప్రముఖులు, సీనియర్ అధికారులు హాజరయ్యారు.

మంత్రులను కేటాయించబడిన పోర్టుఫోలియోలను ప్రకటించలేదు.

శ్రీ గుప్తా ఎన్నికకు అనుకూలంగా పార్టీ నాయకత్వానికి బోటీ చేయకుండా ఉపసంహరించుకొన్న శ్రీ చరణ్ సింగ్, రాష్ట్ర కాంగ్రెసు మంత్రివర్గంలో పదోన్నతులైన శ్రీ హుకుంసింగ్, శ్రీ గిరిధరలాల్, శ్రీ జగన్ ప్రసాద్ రావత్‌లకు కొత్త మంత్రివర్గంలో స్థానం కల్పించడం జరగలేదు.

కొత్త మంత్రివర్గంలోని 13 మంది సభ్యులు నేడు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.

పాత మంత్రివర్గంలోని 10 మంది క్యాబినెట్ హోదాగల మంత్రులు అయిదుగురు డిప్యూటీ మంత్రులు, మరి అయిదుగురు పార్లమెంటరీ కార్యదర్శులున్నారు.

తాను నేడు ప్రకటించిన 12 మంది మంత్రుల జాబితా తుది జాబితాదని మొదటి జాబితా మాత్రమేనని శ్రీ గుప్తా నేడు పత్రికలవారికి తెలియజేశారు.

మంత్రివర్గం స్వరూపం గురించి లేదిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఎట్టి పరిస్థితులలో కూడా కొత్త మంత్రివర్గం స్వరూపం పాత మంత్రివర్గం కంటె పెద్దదిగా వుండదని శ్రీ గుప్తా తెలియజేశారు.

సీనియర్ మంత్రులగు శ్రీ హుకుంసింగ్, శ్రీ గిరిధరలాల్‌లకు కొత్త మంత్రివర్గంలో ఎందుకు స్థానం కల్పించలేదన్న ప్రశ్నకు సమాధానమిస్తూ దయచేసి సహకరించండి ఇటువంటి ప్రశ్నలడిగేటప్పుడు నాకు ప్రతి ఒక్కరి సహకారం కావాలి"అని అన్నారు

15న నిరసన దినం జరపాలని ప్రతిపక్షాల నిర్ణయం

గవర్నరు శ్రీ విశ్వనాథదాస్ గైకొన్న న్యాయ సమ తంకాని చర్యకు నిరసనగా 15వ తేదీన రాత్రిమ ఒంటా "నిరసన దినం" జరపాలని యునైటెడ్ లెజిస్లేటర్ పార్టీ (సంయుక్త విధాయక దళ్) నిన్న జరిగిన సమావేశంలో నిర్ణయించింది

కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నాయకుడు శ్రీ సి. బి. గుప్తాను మంత్రివర్గం ఏర్పాటు చేయవలసిందిగా గవర్నరు ఆహ్వానించడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని వాడు రిత్యానించారు.

ప్రదర్శనలు బహిరంగ సభలు, సమ్మెలు జరపడంద్వారా 15 వ తేదీన నిరసనదినాన్ని జయప్రదం చేయవలసిందిగా మొత్తం ప్రతిపక్ష పార్టీలను, కార్మిక సంఘాలను, విద్యార్థులను ప్రజలను యునైటెడ్ లెజిస్లేటర్ పార్టీ విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ గంగాభక్తని గ్ కూడా నిన్న ఇదే విధంగా విజ్ఞప్తిచేస్తూ ఒక ప్రకటన చేశారు.

శ్రీ సి బి గుప్తా

కొత్త మంత్రివర్గం నిర్మాణంపట్ల శ్రీ కామరాజ్ సంతృప్తి

తనకు నచ్చినవారితో ఏర్పాటు చేయడంలో ప్రధానికి హక్కు కలదని శ్రీ పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 13—

శ్రీమతి ఇందిరా గాంధి మంత్రివర్గంలోని మంత్రుల ఎన్నిక తనకు సంతృప్తి కలిగించినట్టు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నే డిక్కడ తెలియజేశారు.

సాయంవేళ పత్రికా ప్రతినిధుల సమావేశంలో శ్రీకామరాజ్‌ను కొత్తమంత్రివర్గం సంతృప్తికరంగా వున్నదా అని ప్రశ్నించారు.

"ప్రధాన మంత్రి చేసినదానిలో నేను సంతృప్తి చెందాను" అని శ్రీ కామరాజ్ వివరించారు.

శ్రీ సంజీవరెడ్డికి మంత్రివర్గంలో స్థానం ఎందుకు ఇవ్వలేదని ఒక విలేకరి ప్రశ్నించగా "ప్రధానిని ప్రశ్నించండి" అని కామరాజ్ సమాధానం చెప్పారు.

ప్రశ్న : కాంగ్రెసుపార్టీ రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను తిరిగి రాష్ట్రపతిగా ప్రతిపాదించనున్నదా ?

కామరాజ్ : ఆ విషయమై మేమింకా చర్చించలేదు.

నేడు కాంగ్రెసు అధ్యక్షుని కలుసుకొన్నవారిలో ఉప ప్రధాని మురార్జి దేశాయ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, డాక్టర్ చెన్నారెడ్డి, సంజీవరెడ్డి, కె. కె. షా, వి. సి. వేది, ఎల్. ఎన్. మిశ్రాయు, వి. ముఖ్యమంత్రి సి. బి. గుప్తా, హర్యానా ముఖ్యమంత్రి బి. డి. శర్మ, జగజీవన్‌రామ్ వున్నారు.

ఆశ్చర్యం కలుగలేదని పాటిల్ ప్రకటన

బొంబాయి, మార్చి 13— మాజీ రైల్వే మంత్రి, కాంగ్రెసు వర్కింగ్ కమిటి సభ్యుడు శ్రీ ఎస్. కె. పాటిల్ కొత్త మంత్రివర్గంపై వ్యాఖ్యానిస్తూ తనకు ఈ విషయమై ఎక్కువ ఆశ్చర్యం కలుగలేదన్నారు.

కాంగ్రెసు పక్షం ఒకసారి నాయకులాలని ఎన్నుకొన్న తర్వాత, తనకు ఇష్టంవచ్చిన వారిని ఎన్నిక చేసుకొనడం ఆమె ఇష్టమని ఆయన అన్నారు.

సంఘంకు సంబంధించినంతవరకు కొత్త మంత్రివర్గంలో అభివృద్ధి కలదని. అది చేయనున్న కృషిని వేచి చూడాలని పాటిల్ వివరించారు.

కొత్త మంత్రులచే ఆయా శాఖల బాధ్యత స్వీకారం

న్యూఢిల్లీ, మార్చి 13 — నేటి సాయంత్రం నుంచి కొత్త మంత్రులు తమకు కేటాయించిన ఆయా శాఖల బాధ్యతను స్వీకరించినట్టు క్యాబినెట్ సెక్రటేరియట్ విడుదలచేసిన ఒక ప్రకటన ద్వారా తెలుస్తున్నది.

పదవీస్వీకారం ముగిసిన వెంటనే వాణిజ్య శాఖ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ ఉద్యోగ భవన్‌కు వెళ్ళి, ఆ శాఖ కార్యదర్శి కె. వి. లాల్‌తోను, తన మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారులతోను చర్చలు జరిపారు.

శ్రీ జగజీవన్‌రామ్ ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ బాధ్యతను స్వీకరించిన తర్వాత కృషిభవన్‌లో సీనియర్ అధికారులను కలుసుకొన్నారు.

వర్క్స్, సప్లయి, గృహ నిర్మాణశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. జగన్నాథరావు నిర్మాణ భవన్‌కు వెళ్ళి అమలులోవున్న గృహ నిర్మాణ పథకాలను గురించి తెలుసుకొన్నారు.

ఆర్థికశాఖోద్యోగులతో శ్రీ మురార్జి చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 13— ఉప ప్రధాని, ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి పదవీ ప్రమాణం చేసినవెంటనే ఆర్థిక మంత్రిత్వ శాఖకు కాబోలు వెళ్ళారు.

ఆయనకు అక్కడ మాజీ ఆర్థిక మంత్రి శ్రీ శచీన్ చౌధురి, సీనియర్ ఉద్యోగులు స్వాగతం చెప్పారు. శ్రీ దేశాయికి అసంఖ్యాకమైన ప్రజలు స్వాగతం చెప్పారు. ఆ తర్వాత ఆయన ఆర్థిక శాఖ ఉద్యోగులతో చర్చలు జరిపారు.

20వ తేదీన పార్లమెంటులో శ్రీ దేశాయి తాత్కాలిక బడ్జెట్టు సమర్పిస్తారు. ఆర్థిక శాఖలో సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు ఆర్థిక మంత్రి శ్రీ దేశాయితో చర్చలు జరిపారు.

విమానప్రమాదంలో 25 మంది ధుర్మరణం

తూర్పులండన్, మార్చి 14 — దక్షిణాఫ్రికా హనోయాన సంస్థకు చెందిన పైకాంటి విమానమొకటి నిన్న ఇక్కడికి సమీపాన సముద్రంలో కూలిపోయింది. దాంలో ప్రయాణం చేస్తున్న 25 మంది మరణించి వుంటారని భావిస్తున్నారు.

రష్యా కొత్త కాస్మాస్ ఉపగ్రహం

మాస్కో, మార్చి 14— సోవియెట్ యూనియన్ నిన్న మరొక కాస్మాస్ ఉపగ్రహాన్ని ప్రయోగించినట్టు అధికార వార్తా సంస్థ టాస్ వెలడించింది

శాస్త్రీయ పరిశోధనలు నిర్వహించే నిమిత్తం ఇంతవరకు ప్రయోగించినకాస్మాస్ ఉపగ్రహాలలో ఇది నూట నలభై ఏడవది.

శ్రీ బ్రహ్మానంద రెడ్డి వివరణ

(1 వ పేజీ తరువాయి)

అని ఒక విలేకరి సూచించగా, శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ, దీని అర్థం పార్టీ సభ్యులందరకు మంత్రి పదవులివ్వాలని కాదని తెలియజేశారు.

తాను పరిపాలనా వ్యవహారాలలో తనను వ్యతిరేకించే సభ్యులపట్ల కూడా వివక్షత చూపనని మాత్రమే తన ప్రకటనకు అర్థమన్నారు.

విశ్వాసమంటే అర్థమేమిటని ప్రశ్నించగా శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో ఏకాభిప్రాయం సమైక్యభావం వున్నట్టు పార్టీ నాయకులను విశ్వాసం కలగడిమేనని చెప్పారు.

"అయితే, విశ్వాసమంటే అర్థం అర్థం అర్థం చేసుకోవడంకాదు అని ముఖ్యమంత్రి వివరించారు.

పార్టీ నాయకులు విశ్వాసాన్ని అశించేది సిద్ధాంతంలోనా లేక వ్యక్తినాయకత్వంలోనా అని ఒక విలేకరి ప్రశ్నించగా శ్రీ బ్రహ్మానందరెడ్డి సిద్ధాంతాలపై విభేదాలు లేవని అంగీకరించారు.

సిద్ధాంతం ఎక్కడని ప్రశ్నిస్తూ, ఆయన అలోచనలో కనీసం సామ్యం లేకుండడమే నని అన్నారు.

విశ్వాసమంటే తన అభిప్రాయాన్ని మరింత వివరిస్తూ ముఖ్యమంత్రి విశ్వాసమంటే భార్యాభర్తల విశ్వాసంవంటిది కాదని, నాయకునికి ఆయన సహచరులు మద్దతు నివ్వడం, నాయకునికి తగిన మద్దతునిస్తూ ఆయనతోపాటు నిలబడడమేనని వివరించారు.

"రోజుకు పదిసార్లు నాతో మాట్లాడే వ్యక్తి విశ్వాసపాత్రంగా వుండకపోవచ్చుననే విషయం మీకు తెలుసు"నని కూడా ఆయన తెలియజేశారు.

కాంగో మాజీప్రధాని షోంబేకు మరణశిక్ష

సైనికన్యాయస్థానం తీర్పు

కిన్షాసా, మార్చి 14—

కాంగో మాజీ ప్రధాని మోయిసే షోంబే దేశద్రోహానికి పాల్పడినందుకు మరణశిక్షను విధిస్తూ నిన్న ఇక్కడ ప్రత్యేక సైనిక న్యాయస్థానం తీర్పుచెప్పింది

షోంబేపై మోపిన నేరాలను గురించి సైనిక న్యాయస్థానం ఏరోజుకోరోజు విచారణ జరిపింది.

షోంబే ఆస్తులన్నింటిని స్వాధీనం చేసి కోవాలని కూడా కోర్టు ఉత్తరువు చేసింది,

షోంబే ప్రస్తుతం మాడ్రిడ్‌లో నివసిస్తున్నాడని విశ్వసిస్తున్నారు.

మాజీ ప్రధానితో పాటు మరి ఇద్దరు సైనికాధికారులు కూడా మరణశిక్షకు పాత్రులయినారు. వారిలో ఒకరు లెఫ్టినెంట్‌కర్నల్ ఫెర్డినాండ్ సింపోలా, ఈయన కటాంగాకు చెందిన "బాకా" సైనిక దళానికి అధికారిగా వుండేవాడు.

ఈ సైనికదళం 1966 జూలైలో సాగాబాలో తిరుగుబాటు జరిపింది కెప్టెన్ కలోండ మానా రెండవవాడు. అతడు కటాంగా సైనికాధికారిగా వుండేవాడు.

కెప్టెన్ మాంజా, లెఫ్టినెంట్ బాంగూ అను మరిద్దరు నిందితులకు 20 యేళ్ళ కఠిన కారాగారశిక్షను విధించారు.

కింసగానీ తిరుగుబాటులో సంబంధం వున్నదన్న నేరంపై షోంబే అగ్రజుడు థామస్ షోంబేకు 15 యేళ్ళ జైలుశిక్షను విధించారు.

షోంబేకు, కిసంగానీ తిరుగుబాటు దారులకు అను సంధానకర్తగా పనిచేసినందుకు కాంగో కేంద్ర ప్రభుత్వం సాంఘిక వ్యవహారాలమంత్రిత్వ శాఖకు చెందిన లూథర్ ఎమెరీ కిటెంగ్‌కు 20 ఏళ్ళపాటు కారాగార శిక్ష విధించారు.

నిందితులలో ఏ ఒక్కరికి న్యాయవాది సహాయం లభించలేదు.

షోంబే వ్యాఖ్య

మాడ్రిడ్, మార్చి 14 — కాంగో మాజీ ప్రధాని మోయిసే షోంబే నిన్న రాత్రి ఇక్కడ మాట్లాడుతూ, తనకు మరణశిక్షను విధిస్తూ నిన్న సైనిక న్యాయస్థానమిచ్చిన తీర్పు ఏ మాత్రం న్యాయ సమ్మతమైనది కాదని వ్యాఖ్యానించాడు

నది నిమిషాలలోనే ఇచ్చిన తీర్పు ధర్మబద్ధమైనది కాజాలదని అతడు అన్నాడు.

షోంబే మాడ్రిడ్ శివారులోవున్న భవనంలోని ఏడవ అంతస్తులో నివసిస్తున్నాడు. అతడు ప్రస్తుతం బహిష్కృతుడై వున్నాడు.

తనను కోర్టుకు హాజరు కావలసిందిగా ఆదేశిస్తూ అధికారయుతంగా ఎంపిన నోటీసు తనకేమీ అందలేదని షోంబే చెప్పాడు.

పెట్టుబడిదారులు: తిమ్మారెడ్డి భావాలు

("ఆంధ్రజ్యోతి"ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 14— వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి మంత్రి అయిన తర్వాత మొదటి సారిగా బహిరంగసభలో ప్రసంగిస్తూ "పెట్టుబడిదారులు" పట్ల అభిమానం వెల్లడించారు

"పెట్టుబడి దారులకోసం ఖర్చుచేసిన ప్రతి రూపాయినుంచి 60 శాతం వరకు అనేక రూపాలల

వియత్నాం యుద్ధానికై 1,220 కోట్ల డాలర్లు

జూన్ ఆఖరు వరకు పోరాటం మిగియ బోదని అమెరికన్ వర్గాల భావన

వాషింగన్ మార్చి 14 —

వియత్నాంలో జూన్ నెలాఖరు వరకు యుద్ధం అంతమయ్యే అవకాశం లేదని, అమెరికా ఈ యుద్ధాన్ని నిర్వహించ దానికై 1220 కోట్ల డాలరు మంజూరు చేసింది

వియత్నాం యుద్ధం నిర్వహణకై అమెరికా ప్రజాప్రతినిధుల సభ ద్రవ్య కేటాయింపు కమిటీ ప్రత్యేకించిన ఈ మొత్తం జూన్ నెలాఖరులోగా ఖర్చు చేయబడాలి. ప్రెసిడెంటు జాన్సన్ కోరినదానికన్నా ఈ మొత్తం అ కోట్ల 25 లక్షల డాలరు తక్కువ. యితే ప్రధాన యుద్ధ సామగ్రి విషయంలో విధులు ప్రత్యేకించింది ఎట్టి తగ్గింపు జరుగలేదు. 629 కోట డాలర్లు విమానాలు, మందుగుండు సామగ్రి యుద్ధనౌకలు ఇతర సామగ్రి కొనుగోలుకై వ్యయం చేయబడుతాయి 721 ఎఫ్ 4 డి మిగ్ విమానాలు 83 హెలికాప్టర్లు, గస్తీ విమానాలు శత్రుస్థావరాల విధ్వంసం జరుగుతుంది

1966 చివరి మూడు నెలలలో వియత్నాం యుద్ధంలో అమెరికా దాని మిత్రదేశాలు వెలకు ఎదిలంలు రెండు అరిలో ప్రేలుడు పదార్థాలను 700 వేల టన్నుల ఫిరంగి షెల్లను 1100 లక్షల చిన్నఆయుధాల మందుగుండు సామగ్రి వాడాయి. నౌకాదళం వెలకు 36 వేల రౌండ్ల మందుగుండు సామగ్రిని వాడింది.

అమెరికా కేటాయించే ద్రవ్యంలో 543 కోటి డాలరు సైన్యానికి. 354 కోట్లు నౌకాదళానికి 303 కోట్లు విమాన దళానికి లభిస్తాయి

విద్యుచ్ఛక్తి కేంద్రంపై దాడి

సైగాన్ మార్చి 14— నిన్న అమెరికా యుద్ధ మానాలు హానోయ్ సమీపంలో విద్యుచ్ఛక్తి కేంద్రంపై తీవ్రంగా దాడి చేశాయి.

ఖాంబాలా డ్రోవి స్థావరాల నుంచి ఈ దాడులకు బయలుదేరిన విమానాలు యితే టి విద్యుచ్ఛక్తి కేంద్రంపై టన్నుల కొద్దీ బాంబులను వేశాయి. ఆ బాంబుల ప్రేలుళ్ళవల్ల బయలుదేరిన పొగ 32 మైళ్ళదూరం వరకు కూడా కన్పించింది. అమెరికా మానాలు ఈ విద్యుచ్ఛక్తి కేంద్రంపైనేకాక మానవ నిర్మాణం కలిగిన స్థావరాలను కూడా దాడులు చేశాయి.

నిన్న హానోయ్‌పై దాడులలో 400 విమానాలు పాల్గొన్నాయి ఈ దాడులలో ఒక జెట్ విమానం కూలిపోయింది.

నిపాం బాంబులు, కేట్ల ప్రయోగం

దా గహా, మార్చి 14 వియత్నాం సైన్యం మంగలానికి దక్షిణంగాల ప్రాంతంలో జరిగిన పోరాటంలో ఉత్తర వియత్నామ్ సైనికులపై నాపాం బాంబులు రాకెట్లు 750 పౌండ్ల బాంబులు వేయబడినాయి.

ఈ విమానదాడి తరువాత 200 ఉత్తర వియత్నాం సైనికుల శవాలు కన్పించాయి

ఒక దక్షిణ వియత్నాం బటాలియన్ దాదాపు 500 ఉత్తర వియత్నాం సైనికుల మధ్య పోరాటం ప్రారంభమైన రెండు గంటలకు అమెరికా విమానాలు దాడిచేశాయి.

థాయిలాండ్‌లోవిమానస్థావరాలు

వాషింగన్, మార్చి 14 — బి. 52 బాంబర్ విమానాలకై థాయిలాండ్‌లో స్థావరాల ఏర్పాటుకు ఒప్పందం కుదిరిందన్న వార్తపై అమెరికా రక్షణ శాఖ వ్యాఖ్యానించ నిరాకరించింది. ఏప్రిల్ మొదటి తేదీ నుంచి థ్రాయిపోరి విమానాలు థాయిలాండ్ స్థావరాలనుంచి పనిచేస్తాయని మాత్రం ఈ వర్గాలు సూచించాయి.

దక్షిణవియత్నాంలో అసంతృప్తి

సైగాన్ మార్చి 14— దక్షిణ వియత్నాంలో అమెరికా వ్యతిరేకతతోపాటు రాజకీయ మత అసంతృప్తి ప్రబలుతున్నదని రాయన్న అరు నెలలక్రితం పట్టబడ్డమైన ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి వియత్నాం జరుగుతున్నా ఈ అసంతృప్తి ఎల్లవల్ల అమెరికా వర్గాలు వియత్నాం ప్రభుత్వ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి

వియత్కాంగ్ దాడి

సైగాన్, మార్చి 14— ఒక దక్షిణ వియత్నాం పట్టణంలో గెరిల్లాలు అకస్మాత్తుగా నిన్న ఒక పోలీసు స్టేషనుపై దాడులు చేయడానికై ఒకేసారి ఒకేసారి పదుతూ వియత్కాంగ్ గెరిల్లాలు దాడిచేశారు. చేతిబాంబుల పేలుతూ రివాల్వర్లు కాలుస్తూ పట్టణంలోకి ప్రవేశించారు ఒక స్థానికుడికాక కంఠను వియత్కాంగ్‌లు ఏకకాలంలో దాడిచేశారట

మొ ఢిల్లీలో ప్రధాని ఇందిరా గాంధి స్వగృహంలో పత్రికా విలేకరులతో ముచ్చటిస్తున్నప్పటి చిత్రం

లోకసభలో వరొక వర్గం ఏర్పాటును పి.ఎస్.పి. యత్నం

న్యూ ఢిల్లీ, మార్చి 14— లోకసభలో ఒక కొత్త వర్గంగా ఏర్పడడానికి తమతో చేరవలసిందిగా ఎనిమిది రాజకీయ పార్టీలను ప్రజాసోషలిస్టు పార్టీ నేడు అహ్వానించింది

సంయుక్త సోషలిస్టుపార్టీ, ఫార్వర్డ్ బ్లాక్, రిపబ్లికన్ పార్టీ, రిపబ్లికన్ సోషలిస్టుపార్టీ, రైతులు, కార్మికులపార్టీ, బంగ్లా కాంగ్రెసు, ద్రవిడ మున్నేత్ర కజగం, మైసూరుకు చెందిన జనతా ఎఫ్

పి. ఎస్. పి తో ఈ పార్టీలన్నీ సమైక్యమయే పక్షంలో లోకసభలో ఈ వర్గం సంఖ్య 75 కానుంది

పార్లమెంటులోను, రాష్ట్ర శాసన సభలలోను ఒక "వామపక్ష వర్గం" ఏర్పాటుకు తొడ్పడ వలసిందిగా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు పంపిన ఆహ్వానాన్ని త్రోసిపుచ్చుతూ పై విధమైన ఒక లేఖను అయనకు పి ఎస్ పి ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్‌భసిన్ వ్రాశారు.

ఇందిర-మురార్జీల సయోధ్య

డాక్టర్ లోహియా వ్యాఖ్య

లక్నో, మార్చి 14 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ మురార్జీలమధ్య కుదిరిన రాజీకి ప్రథమ ఫలితం శ్రీ జగజీవన్ రామ్‌ను అంతకు దిండడానికి డాక్టరు రామ మనోహర లోహియా నేడిక్కడ అన్నారు అందుకు అయనకు అధిక టక్కైన ఆహారం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు

నూతనంగా ఏర్పడిన కేంద్ర మంత్రివర్గంపై వ్యాఖ్యానిస్తూ శ్రీ లోహియా పై విధంగా అన్నారు

ఇందిర, మురార్జీలలో ఎవరు గాని లేక ఇద్దరు లేగాని తమ తమ పదవులకు రాజీనామా తీసుకోవలసి దని అయన అన్నారు ఈసారి ఆహార రంగంలో మనం ఎదుర్కొనే పైపల్యాలకు ఆహార మంత్రి ఒక్కరే కాకుండా శ్రీమతి ఇందిరా, శ్రీ మురార్జీలు కూడా బాధ్యత వహించవలసి వుంటుందని ఆయన అన్నారు

ఫ్రెంచి పార్లమెంట్ లో డిగోల్ పక్షంవారికి ఒకే ఒక స్థానం మెజారిటీ

పారిస్, మార్చి 14—

ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీలో డిగోల్ వర్గానికి ఒకేఒక స్థానం మెజారిటీగా లభించింది

కార్మికా దీవికి చెందిన బాసియా నియోజక వర్గంనుంచి జరిగిన ఎన్నికలో పోలైన వోట్లు తిరిగి లెక్కించినప్పుడు డిగోల్ పక్షం చరిత్రాత్మకమైన విజయాన్ని పొందింది.

డిగోల్ పార్టీ తరపు పోటీచేసిన అభ్యర్థికి 18607 వోట్లు రాగా, వామపక్షాల సమూహ అభ్యర్థికి 18213 వోట్లు లభించాయి

ఈ ఒక్కస్థానం రావడంతో డిగోల్ వారికి పార్లమెంట్‌లో పూర్తి మెజారిటీ సమకూరింది.

మొత్తం 486 నియోజక వర్గాలలో 484 స్థానాలలో ఫలితాలు వెల్లడైనప్పుడు గాలిస్టులకు 243 స్థానాలు లభించాయి ప్రతిపక్షాలకు 241 స్థానాలు దక్కాయి.

విజయదాయకమైన బాసియా స్థానాన్ని గెలిచిన అభ్యర్థి గెలుచుకొన్నట్టు ఎన్నికల వివాదాల సంస్థ అధికారి నిన్న రాత్రి ప్రకటించారు.

ఓటింగ్‌లో అవకతవకలు జరిగినవని ఫిర్యాదులు వచ్చినందున, ఆ స్థానంలో వామపక్ష సమూహ్యాను బలపరిచే ఎందరి సభ్యులు ప్రదర్శనలు జరిపి దువ్వల వోట్లను తిరిగి లెక్కించారు

పదేళ్ళుగా మంత్రి మ్యాల్ వారిస్ నియోజకవర్గం నుంచి పోటీచేసి అపజయాన్ని పొందారు.

లోకసభ స్పీకర్ పదవి

శ్రీ శాంతిలాల్ షా, డి. కె. కుంతేల పేర్లు వినవస్తున్నవట

న్యూ ఢిల్లీ, మార్చి 4— లోకసభ సమావేశం ప్రారంభం కానున్న సందర్భంలో రేపు సాయంత్రం జరుగనున్న కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో లోకసభ స్పీకరు డిప్యూటి స్పీకర్ పదవులకు అభ్యర్థులను నిర్ణయించే విషయమై పరిశీలించబడినవి భావిస్తున్నారు

ఈ సమావేశానికి పార్టీ నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షత వహిస్తారు

స్పీకర్ పదవికి అభ్యర్థిగా శ్రీ శాంతిలాల్ షా పేరు ప్రముఖంగా వినవస్తున్నది. ఆయన బొంబాయి నుంచి లోకసభకు ఎన్నికైనారు.

ఈ సందర్భంలో బొంబాయి అసెంబ్లీ మాజీ స్పీకర్ శ్రీ డి కె. కుంతే పేరుకూడా లాబీవర్గాలలో పేర్కొనబడుతున్నది ఆయన ఇండిపెండెంటుగా లోకసభకు గెలుపొందారు.

లోకసభ స్పీకర్ ఎన్నిక మార్చి 17 వ తేదీన జరుగుతుంది ఈ ఎన్నికను తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సేఠ్ గోవిందదాసు నిర్వహిస్తారు.

రాజకోట్ జిల్లాలోని జెట్‌పూరు నుంచి గుజరాత్ అసెంబ్లీకి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎన్ పటేల్ ఎన్నికైనారని ప్రకటించినట్టు అహమ్మదాబాద్ వార్త.

గుజరాత్ కొత్త దాన్యమంత్రి

శ్రీ గోవిందాసు బీహార్, గుజరాత్ దుర్భిక్షప్రాంతాల సహాయార్థం ఎనిమిది లక్షల రూపాయల నిధి వసూలు చేసినట్టు అహమ్మదాబాద్ వార్త

శ్రీమతి ఇందిర కొత్త మంత్రివర్గం

1957వ సంవత్సరం తర్వాత చాలా పెద్ద క్యాబినెట్

న్యూఢిల్లీ మార్చి 14— 1957 తరువాత నిర్మాణమైన కేంద్రమంత్రివర్గాలన్నింటిలో ఇప్పటి మంత్రివర్గం పెద్దది

1957 లో శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఆయుకాలాన కేంద్ర మంత్రివర్గంలో 12 మంది కాబినెట్ మంత్రులు ఉండేవారు ఒక సంవత్సరానంతరం న్యాయశాఖకు సిట్ మంత్రిగావున్న శ్రీ ఎ. కె. సేనికు కాబినెట్‌హోదా లభించింది.

1958 లో మౌలానా అజాద్ మరణానంతరం హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం కేంద్రమంత్రివర్గంలో ప్రవేశించారు. 1959లో డాక్టర్ పి. సుబ్బరాయన్‌ను రవాణా సౌకర్యాల మంత్రిగా తప్పించడం జరిగింది. శ్రీ ఎ.పి జైన్ రాజీనామా ఇచ్చిన ఫలితంగా శ్రీ పాటిల్ ఆహారమంత్రిగా బాధ్యతలుస్వీకరించారు.

1957 లో నియమితులైన స్టేట్‌మంత్రుల సంఖ్య 15 మాత్రమే. తరువాతి ఒక సంవత్సరానికి మరొకమంత్రిని చేర్చుకున్నారు. 14 మంది డ్యూటీమంత్రులుగా నియమింపబడ్డారు. 1958 లో ఐదుగురు, 1959, 60లో ఒక్కొక్కరు అదనంగా డిప్యూటీ మంత్రులుగా నియమించబడారు.

1962 లో తిరిగి నెహ్రూ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసినప్పుడు 17 మంది కాబినెట్ మంత్రులు ఉన్నారు వీరికితోడు 12 మంది స్టేట్ మంత్రులు. 22 మంది డిప్యూటీ మంత్రులు వున్నారు.

1964 లో శ్రీ లాల్‌బహదూర్ కొత్త మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసినప్పుడు 14 మంది క్యాబినెట్ మంత్రులు 16 గురు స్టేట్ మంత్రులు. 22 మంది డిప్యూటీ మంత్రులు వున్నారు.

శ్రీ కొత్త మరణానంతరం శ్రీమతి ఇందిరా గాంధి ప్రధానమంత్రి మంత్రివర్గాన్ని స్థాపించినప్పుడు కొత్త మార్పులేవీ చేయబడలేదు.

కాని ఈసారి పార్లమెంటులో కాంగ్రెసు బలం తగ్గినప్పటికీ ప్రస్తుత మంత్రివర్గంలో ప్రధానికాక 18 మంది క్యాబినెట్ మంత్రులు వున్నారు. స్టేట్ మంత్రులు 14 మంది వున్నారు.

కొన్ని ఎత్తి లలో ప్రకటించిన విధంగా స్వతంత్రపార్టీతో తమిళనాడు ఫార్వర్డ్ బ్లాక్ కలిసిపోవడం నిజంకాదని స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ మరిస్వామి ప్రకటించినట్టు మద్రాసు వార్త.

చైనానుంచి అణ్వాయుధాలు లేని రాజ్యాల రక్షణ

అమెరికా, రష్యాల మధ్య ఒప్పందంల్ల ప్రయోజనం ఉండబోదని డీన్‌రస్క్ ప్రకటన

వాషింగటన్ మార్చి 14—

అణ్వాయుధ సంపత్తికల జ్యంగా తయారవుతున్న చైనా ప్రమాదంనుంచి మిగతా దేశాల రక్షణకు అమెరికా సోవియెట్ యూనియను ఏదైనా ఒప్పందం చేసుకొనడంవల్ల ప్రయోజనం ఉంటుందని తాను తలచడంలేదని అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ అభిప్రాయపడారు

అణ్వాయుధవ్యాప్తి నిరోధక ఒప్పందంపై చైనా అణ్వాయుధ రాజ్యంగా అభివృద్ధి పొందడంవల్ల కలిగే ప్రభావాన్ని అమెరికా అణుశక్తి కమీటి పరిశీలించిన మీదట డీన్‌రస్క్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పై అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

అణ్వాయుధ వ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకాలుచేసే అణ్వాయుధ సంపత్తి లేని రాజ్యాలకు చైనా అణ్వాయుధ శక్తి వల్ల ఏర్పడ్డ ప్రమాదం నుంచి రక్షించడానికి మార్గం లేదన్న అనుమానాలే రూఢి అవుతున్నాయని డీన్‌రస్క్ పేర్కొంటారు

అణుశక్తి కమిటీతరపున అణ్వాయుధ ఉప కమిటి చైర్మన్ సెనేటర్ హ్యేనిజాన్సన్ అణ్వాయుధ నిరోధ ఒప్పందంతోపాటు అణ్వాయుధాలు లేని రాజ్యాలకు రక్షణ కల్పించడానికి తగు నిర్ణయాన్ని ఆలోచించవలసి వుంటుందనిఅన్నారు.

ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులు అమెరికా రష్యాలు చేసుకొనే ఒప్పందాల వల్లనే అణ్వాయుధాలు లేని రాజ్యాలకుపై గ్యారంటీలు లభించాలి అని అన్నారు

డీన్‌రస్క్ పత్రికా ప్రతినిధులతో ఈ అంశాన్ని చర్చిస్తూ అణ్వస్త్రాలు లేని రాజ్యాల రక్షణ బాధ్యత ప్రాథమికంగా సంయుక్త రాజ్య సమితిదని అన్నారు. ఈ సందర్భంలో రష్యాతో ఎటి ఒప్పందాన్ని గురించి అమెరికా అలోచించడంలేదని తెలిపారు

మెంటర్ జాన్సన్, ఈ సంవత్సరాంతం వరకు చైనా మధ్యరకం అణుమిసైల్ లను చైనా తయారు చేయగలదని 1970 ప్రాంతంలో దూరదేశాలపై ప్రయోగించగల మిసైలు తయారు చేసగలదని అంచనా వేశారు.

అణ్వాయుధ పోటీని నిరోధించడానికి అమెరికా, సోవియెట్ యూనియన్‌లు సంప్రతించడానికి అంగీకరించాయి

రాజస్థాన్ ప్రతిపక్ష నాయకుల ఆక్షేపణ

(1వ పేజీ తరువాయి)

కొనసాగనీయమని పేర్కొంటూ ప్రతిపక్షాల నాయకులు చేసిన ప్రయత్నాలలోకొన్ని భాగాలను కూడా గవర్నర్ కేంద్రానికి వ్రాసిన లేఖలో పొందుపరచినట్టు తెలుస్తున్నది.

రాజస్థాన్‌లో ప్రజాస్వామ్య రీతిలో ఎదుర్కొనసాగేస్థితిలో లేదనికూడా గవర్నర్ ఆ లేఖలో పేర్కొన్నారు.

ప్రస్తుతం రాజస్థాన్‌లో కాంగ్రెసు, ప్రతిపక్షాల బలాబలాలు సమానంగాయిలో వున్నాయని, ఎడిస్థితిలో రాష్ట్రంలో నిర్దేశించబడిన నిబంధనల ప్రకారం ప్రభుత్వం నడిచేయడం కష్టమని, అందువల్ల అసెంబ్లీని రద్దు చేసి, రాష్ట్రపాలనను కేంద్రం చేపట్టాలని గవర్నర్ ఆ లేఖలో సూచించారు

శ్రీ ఎస్. ఎమ్. జోషీ విమర్శ

రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలన విధించడంపట్ల ఎస్. ఎస్. పి చైర్మన్ శ్రీ ఎస్. ఎం. జోషీ తమ తీవ్రవిరసనను ప్రకటించారు

"ప్రజాస్వామ్యం దారుణ హత్య"గా అయన దానిని అభివర్ణించారు.

"ప్రజాస్వామ్య సిద్ధాంతాల మీద పై అధికారాన్ని అంటిపెట్టుకొని వుండాలన్న ధోరణిని రాజస్థాన్‌లో రాష్ట్రపాలన విధించడంతో కొత్త కాంగ్రెసు ప్రభుత్వం వ్యక్తపరచింది. ఈ విధమైన నియంతృత్వ ధోరణిని ప్రజలు సహించరాదు" అని జోషి పేర్కొన్నారు.

శ్రీ మానిక్ చంద్ సూరన్ ప్రకటన

రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలన విధించడం "ప్రజాస్వామ్యానికే గుదిబండ" అని ఎస్. ఎస్ పి. అధికార ప్రతినిధి శ్రీ మానిక్‌చంద్ సూరన ప్రకటించారు.

విరిత కార్యక్రమంప్రకారం నేడు జరగవలసియున్న అసెంబ్లీ సమావేశాలో శ్రీ సుఖాడియాను ఎదిరించుకుండా రాష్ట్రపతి పాలనను ఒక ఆయుధంగా ఉపయోగించారని ఆయన మర్మించారు.

"శ్రీ సుఖాడియా పూర్తిగా విజయం పొందినప్పటికీ తనకు మెజారిటీవున్నదని శ్రీ సుఖాడియా ఇంకా ఎకటను చేయడం మిక్కిలి హాస్యాస్పదం" అని ఆయన పేర్కొన్నారు.

జనసంఘం ఉపాధ్యక్షుడి ప్రకటన

సుఖాడియా మంత్రివర్గాన్ని మేము ఎడగొట్టాం ఇపుడు రాష్ట్రపతి పాలనను కూడా మేము ఎదుర్కొంటల చేస్తాం" అని భారతీయ జనసంఘం ఉపాధ్యక్షుడు లైరన్ సింగ్ షెకావటి ప్రకటించారు

సంయుక్తదళ్ విమర్శ

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను విధించడంపట్ల సంయుక్తదళ (రాజస్థాన్‌లో ప్రతిపక్షం, అధికార ప్రతినిధి ఒకరు నిన్న తీవ్రంగా విమర్శించారు.

మహారావల్ ప్రకటన

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టడం మిక్కిలి దురదృష్టకరమైన విషయంగా సంయుక్తదళ్ నాయకుడు శ్రీ మహారావల్ లక్ష్మణ్ సింగ్ పేర్కొన్నారు.

శాంతి, భద్రతల పరిరక్షణ శాఖతో అసెంబ్లీని సస్పెండ్ చేయడం మిక్కిలి దుర్నీయమైన విషయమని అన్నా

జనసంఘం ప్రకటన

జూన్ మార్చి 14 — రాష్ట్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పరచడానికి ప్రతిపక్షపార్టీలకున్న న్యాయసమ్మతమైనహక్కును రద్దుచేయడానికి రాష్ట్రపతి పాలనను ఒక ఆయుధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టినట్టు ఇక్కడి జనసంఘం నాయకులు ప్రకటించారు.

ఇండియాలో కొత్త టర్కీ-రాయబారి

న్యూఢిల్లీ, మార్చి 14 — టర్కీ కొత్త రాయబారి శ్రీ ఉస్మాన్ ఓల్కే నేటి ఉదయం ఇక్కడ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు తన నియామక పత్రాలను సమర్పించారు.

శ్రీ ఓల్కే ఈ సందర్భంలో ప్రసంగిస్తూ టర్కీ, ఇండియాలు ఆధునిక ప్రపంచంలో భిన్న సంస్కృతులకు ప్రతినిధులుగా నిలిచి తున్న వని, ప్రజాస్వామ్యం, మత నిరపేక్షతావాదం, సాంఘిక సంక్షేమం లక్ష్యాలకు దేశాలకు అనుసరణీయమైన పని పేర్కొన్నారు.

ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి నిర్మూలన

తన ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని బీహారు ముఖ్యమంత్రి శ్రీ ఎం. పి. సిన్హా స్పష్టీకరణ

ఆహార విషయంలో రాష్ట్రానికి వీలైన సహాయానికి ప్రధాని, కేంద్ర ఆహార మంత్రి హామీ పడినట్టు ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 14—

రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలో వ్యాపించిన అవినీతిని నిర్మూలించడానికి తన ప్రభుత్వం కృత నిశ్చయతో ఉన్నట్టు బీహారు ముఖ మంత్రి శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా నేడిక్కడి జరిగిన పత్రికాగోష్ఠిలో చెప్పారు

బీహారులో ప్రభుత్వపరంగా ఏర్పాటైన కాంగ్రెసేతర ప్రభుత్వానికి శ్రీ సిన్హా నాయకత్వం వహిస్తున్నారు.

ఈ లక్ష్యసాధనకు ప్రథమ సోపానంగా కొత్త మంత్రివర్గంలోని మంత్రులు తమ నీతి నిజాయితీలకు సందర్భించి ఉన్నత ప్రమాణాలను నెలకొల్పవలసి ఉంటుందని ఆయన అన్నారు. వారు సీజర్ భార్యలా సుమానానికి అతీతంగా ఉండాలని ఆయన అన్నారు.

ఈవిషయానికి సంబంధించి తనమిత్రమంత్రివర్గంలోని సభ్యులందరు ఏకాభిప్రాయంతో ఉండడంవల్ల శ్రీ సిన్హా హర్షంప్రకటించారు.

ఈ పత్రికా గోష్ఠిలో ముఖ్యమంత్రితో పాటు ఉపముఖ్యమంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్, రెవిన్యూ మంత్రి శ్రీ ఇంద్రదీప్ సిన్హా కూడా మాట్లాడారు.

ఈ పత్రికా గోష్ఠిలో అనేక విషయాలపై ప్రశ్నలు వేయడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి మధ్య గల సంబంధాలు, ఆహారకొరత, మంచినీటి కొరత లాంటి సత్వరం పరిష్కరించవలసిన సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వ కోశాగారం ఖాళీ అవడం వరకుగల సమస్యలపై మంత్రుల అభిప్రాయాలు తెలుసుకోవడం జరిగింది.

ప్రధానితో సమావేశం

శ్రీ సిన్హా ప్రధానిశ్రీమతి ఇందిరాగాంధిని నిన్న సాయంత్రం కలుసుకొని రాష్ట్రంలోని కిష్టకరమైన ఆహార పరిస్థితిని వివరించారు. కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగజీవనరామ్ కూడ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వచ్చే ఎనిమిది మాసాలలోను బీహారుకు నెలకు మూడున్నర లక్షల టన్నుల ఆహార ధాన్యాలు అవసరం కాగలవని శ్రీ సిన్హా అన్నారు ఈ మొత్తం సహాయం కేంద్ర ప్రభుత్వంనుంచి రావలసి వుంటుందని ఆయన అన్నారు.

ఆహార ధాన్యాలతోపాటు మంచినీరు పశుగ్రాసం సమస్యకూడ తక్షణమే పరిష్కరించవలసి వుంటుందని ఆయన అన్నారు

ప్రధాని, ఆమె సహచరులు కేంద్ర ప్రభుత్వ పరిమితులకు లోబడి బీహారుకు పూర్తిసహాయం చేయడానికి హామీ ఇచ్చినట్టు ఆయన అన్నారు.

రెవిన్యూమంత్రి ప్రకటన

జంషెడ్‌పూరిలో జరిగిన అంతర్జాతీయ జమీందారీ హక్కులను రద్దు చేయడానికి బీహార్ మిశ్రమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్టు రెవిన్యూ మంత్రి శ్రీ ఇంద్రదీప్ సింగ్ నిన్న జంషెడ్‌పూరిలో ప్రకటించారు.

భారత కమ్యూనిస్టుపార్టి బీహార్ శాఖకు శ్రీ ఇంద్రదీప్ సింగ్ కార్యదర్శిగా వున్నారు

పూర్వపు కాంగ్రెసు మంత్రులు వారి అస్తులకు సంబంధించి వచ్చిన ఆరోపణలపై విచారించడానికి ఒక విచారణసంఘాన్ని నియమించబోతున్నట్టు శ్రీ సింగ్ చెప్పారు

డాక్టర్ త్రిగుణసేన్ ఢిల్లీ ప్రయాణం

కేంద్రంలో కొత్త విద్యామంత్రి

వారణాసి, మార్చి 14— కేంద్ర విద్యామంత్రిగా నియమితులైన బెనారస్ హిందూ యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ త్రిగుణసేన్ రేపురాత్రికి ఢిల్లీ బయలుదేరుతున్నారు.

తన భవిష్యత్తు కార్యక్రమానికి సంబంధించి అడిగిన ప్రశ్నలకు సమాధానంగా కొత్తపదవిని స్వీకరించడానికి తనకు కొంత కాలం పడుతుందని ఆయన అన్నారు కొత్తపదవిని స్వీకరించడానికంటె ముందు బెనారస్ యూనివర్శిటి పరిపాలనను పక్కా పెట్టవలసి వుందని ఆయన అన్నారు.

స్విట్జర్ ల్యాండ్ లో మూడునెలలు మకాం చేయడానికి స్వెట్లానాకు అనుమతి

బెర్నె మార్చి 14 — భారతదేశంలోను, అమెరికాలోను ఉండడానికి చేసిన ప్రయత్నాలు విఫలమైన తర్వాత స్టాలిన్ కుమార్తె స్వెట్లానా స్విట్జర్‌ల్యాండ్‌కు వచ్చిందని స్విట్జర్‌లాండ్ విదేశీ వ్యవహారాల మంత్రి ఒకరు తెలిపారు కాని, స్విట్జర్‌లాండ్ పోలీసు వ్యవహారాల మంత్రి దీన్ని ధృవీకరించలేదు. ఇటి ప్రశ్నలను ఆ దేశాలనే అడగాలని అయన అన్నారు.

భారతదేశంలో ఉండాలనే స్వెట్లానాకోర్కె పరిపూర్తి కాకపోవడంతో ఆమె స్విట్జర్‌లాండ్‌కు వచ్చింది. భారతదేశం నుంచి బయటికి రావడానికి ఏర్పాట్లు చేసిన అమెరికాకు, ఇప్పుడు ఆమె వెళ్ళాలగడం అసాధ్యమని, ఇటలీ రాజధాని రోమ్‌కు వచ్చిన తర్వాత ఆమె అమెరికాకా వెళ్ళలేనని గమనించగల్గిందని లుడ్విగ్ వాన్‌మూన్ తెలిపారు ఆమె ఎందుకు వెళ్ళలుగలేదో అయన వివరించలేదు.

తన భారతీయ భర్త అస్తికలను తీసుకొని నాలుగు నెలల క్రితం భారతదేశానికి వచ్చినప్పుడే తిరిగి సోవియెట్ యూనియన్‌కు వెళ్ళకూడదని ఆమె నిర్ణయించుకున్నదని భారతదేశంలో వుండిపోవాలనే తన కోర్కె పూర్తిఅయ్యే అవకాశం లేనందున ఆమె ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయానికి వెళ్ళి కోరగా వారు రోమ్ వరకు ఆమెప్రయాణాన్ని ఏర్పాటు చేశారని వాన్‌మూన్ చెప్పారు.

రోమ్‌లో విసా కొరకు స్విస్ ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రతించమని అమెరికా దౌత్యవర్గాలను కోరినదని కాని వారు సంప్రతించకలుగలేదని వాన్‌మూన్ తెలిపారు. స్వెట్లానా స్విట్జర్‌లాండులో ఆశ్రయాన్ని కోరిందా? అన్న ప్రశ్నకు ఇంకా ఆ ప్రశ్న ఉదయించలేదని అన్నారు.

స్విట్జర్‌లాండ్‌లో ఆర్సెన్ ఓవర్‌లాండ్ ప్రాంతంలో ఆమె ఉన్నదని నిర్దేశించిన ప్రాంతంలోనే ఆమె ఉన్నదని తెలుస్తున్నది.

భారత అమెరికా అధికారులు స్వెట్లానా మన దేశంలో ఆశ్రయాన్ని కోరలేదని నిన్న స్పష్టం చేశారు.

స్విట్జర్‌లాండ్‌లో మూడు నెలలు ఉండడానికి స్వెట్లానాకు అనుమతి ఇచ్చారు. ఆమె అవసరమైతే ఇంకా దీర్ఘకాలం ఉన్నా స్విస్ ప్రభుత్వానికి అభ్యంతరం ఉండబోదని వాన్‌మూన్ తెలిపారు

స్వెట్లానా వయస్సు 42 సంవత్సరాలు. గత శనివారం రోమ్‌నుంచి జెనీవాకు వచ్చింది. వెంటనే స్విస్ ప్రభుత్వ అర్స్ పర్వతప్రాంతంలోరహస్యస్థలానికి ఆమెను పంపినది. ఆమెరక్షణకు స్విస్ ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేసింది.

బ్రిటన్‌లో ఆశ్రయానికి విజ్ఞప్తి

లండన్, మార్చి 14 — జోసఫ్ స్టాలిన్ కుమార్తె స్వెట్లానాకు బ్రిటన్‌లో ఆశ్రయమివ్వాలని లేబర్ ఎం. పి. శ్రీమతి మార్గరెట్ మెకేకామన్స్ సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. బ్రిటిష్ ప్రభుత్వానికి రాజకీయ ఆశ్రయాలు ఇచ్చే సాంప్రదాయం పూర్వం నుంచి కలదని. స్వెట్లానాకు కూడా ఇవ్వాలని ఆమె కోరారు.

శ్రీమతి మెకే తీర్మానం పార్లమెంటులో ఓటుకు వచ్చే అవకాశం లేదని తెలుస్తున్నది.

అలహాబాద్, మార్చి 14 — జోసఫ్ స్టాలిన్ కుమార్తె స్వెట్లానా రెండు సార్లు అలహాబాద్‌కు వచ్చింది. గతించిన ఆమె భర్త బ్రజేష్‌సింగ్ అస్తికలను డిసెంబర్ 25 వ తేదీన కాలాకంకర్ వద్ద గంగా నదిలో నిమజ్జనంచేసి, స్వగృహ బ్రజేష్ సింగ్ ఒక కేంద్ర మంత్రికి వినతుండ్రి అవుతారు. ఆమె తన భర్త స్వదేశమైన కాలాకంకర్‌లో ఉండదలచి సోవియెట్ ప్రభుత్వాన్నితనవిసాను పొడిగించమని కోరింది. సోవియెట్ ప్రధాని కోసిగిన్‌కు కూడా ఒక లేఖ వ్రాసింది. కాని ఆమె కోరిక మన్నించబడలేదు.

ఎన్నికల పర్యటన సందర్భంగా రాయ్‌బరేలికి ప్రధాని శ్రీమతి గాంధి వచ్చినప్పుడు కూడా అమెనుకలసి భారత పౌరునిగా భారతదేశంలో ఉండిపోదలచినట్టు స్వెట్లానాతనకోర్కెనువ్యక్తంచేసింది

అలహాబాద్‌

మహిళల పాతకాలపు అలవాట్లలో మార్పు

స్త్రీ జనాభ్యుదయశాఖ కొంత సాధించ గలిగినదని అధికారిణుల అంచనా

అరసవల్లిలో మహిళామండలి భవనానికి ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) శ్రీకాకుళం, మార్చి 14 —

స్త్రీ సంక్షేమశాఖ కృషి ఫలితంగా మహిళలలో ఒక విధమైన చైతన్యం కలిగినదని, వారిలో విజ్ఞానం వ్యాప్తి చెందుతున్నదని, వారి పాతకాలపు అలవాట్లలో మార్పులు కనుపిస్తున్నాయని మొన్న అరసవల్లిలో మహిళామండలి భవనాన్ని ప్రారంభిస్తూ ఆ శాఖ ప్రాంతీయ డైరెక్టరు శ్రీమతి కృష్ణకుమారి రావు అభిభాషించారు.



సూళ్ళూరుపేట నుంచి అసెంబ్లీకి ఎన్నికైన శ్రీ పిటల వెంకట సుబ్బయ్య

శ్రీకాకుళం శ్రీ సంక్షేమ శాఖ వెల్‌ఫేర్ అధికారి వస తాదేవి అతిథులకు స్వాగతం చెప్పారు. సభకు జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీమతి కృష్ణకుమారి రావు తమ ఉపన్యాసంలో శ్రీ సంక్షేమ శాఖ గత దశాబ్దికాలంగా దేశంలో మహిళాభ్యుదయానికి చేసిన కృషిని సాధించిన అభ్యుదయాన్ని వివరించారు.

ఇతర శాఖలలో అభివృద్ధి సనులు ప్రత్యేకంగా చూపడానికి కనుపించే గా వుంటాయి కాని, ఈ శాఖలో అలా చూపడానికి ప్రత్యేకంగా ఏమీ వుండే అవకాశాలేదని పెద్దగా ప్రగతిని సాధించలేకపోయినా, ప్రగతి పథంలో ఇది నడుస్తున్నదని. స్త్రీలలో సాంఘిక, వైజ్ఞానిక రంగాలలో మంచి పరివర్తనను కలిగించినదని ఆమె వక్కాణించారు

శ్రీ బి. ఎస్. శాస్త్రి అరసవల్లిలో మహిళా మండలి 1951లో ఆనాటి జిల్లా కలెక్టరు శ్రీ భగవాన్‌దాస్ ప్రోత్సాహంతో రూరల్ వెల్‌ఫేర్ స్కీమ్ కింద ప్రారంభమయినదని, అప్పటినుంచి ఆ మండలి స్త్రీల అభివృద్ధికి కృషి చేస్తున్నదని చెప్పారు.

శ్రీకాకుళం శ్రీ సమాజం అధ్యక్షులు శ్రీమతి దిగుమర్తి సువర్ణాయి మాటాడుతూ స్త్రీలు మహిళా సంఘాలద్వారా ఐకమత్యతో తమ సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం చట్ట రూపేణా కలిగించిన హక్కులను సాధించుకోవడానికి ప్రయత్నింపవలసిన్నారు.

మరి కొందరు మహిళలు ఉపన్యసించిన పిదప ప్రభుత్వ సంక్షేమశాఖ శ్రీకాకుళం జిల్లాలోని ఎనిమిది మహిళా సంఘాలకు ఇచ్చిన అయిదు వేల రూపాయలను ఆయా సంఘాల ప్రతినిధులకు అందచేశారు.

చెలిగ్రాఫిస్టుల "నిబంధనల ప్రకారంఎని" ఆందోళన ఉద్యమంలో పాల్గొన్నందున, భోపాల్ టెలిగ్రాఫ్ కార్యాలయంలో పని చేస్తున్న 11 మంది టెలిగ్రాఫిస్టులను సర్వీసు నుంచి తొలగించినట్లు భోపాల్ వార్త.

గరగపర్రులో బాలయోగి, నాగయోగి

భీమవరం, మార్చి 14 — ఇక్కడకు నాలుగు మైళ్ళ దూరానున్న గరగపర్రులో సుమారు 15 సంవత్సరాల నుంచి తపస్సులో వున్న "బాలయోగి", సుమారు ఎనిమిది సంవత్సరాల నుంచి తపస్సులో నున్న "నాగయోగి" శివరాత్రి సందర్భంగా తొమ్మిది పగలు తేదీలలో రెండు రోజులపాటు భక్తులకు కనిపించారు.

ఈ ఇద్దరు యోగులకు ప్రత్యేక మందిరాలను గ్రామస్థులు నిర్మించారు. నాగయోగి మందిరాన్ని శ్రీ ఘంటా వెంకటరత్నం సోదరులు గ్రామస్థుల సహాయంతో సుమారు మూడు సంవత్సరాల క్రితం నిర్మించారు.

ఈ ఇరువు శివరాత్రి సందర్భంగా మినహా ఇతర సమయాలలో కనిపించరు.

గరగపర్రు పంచాయతీ వారు, గ్రామీణులు శివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లు కావించారు

శ్రీ తోట రామస్వామి కాకినాడ పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, మార్చి 14 — తొమ్మిదవ తేదీన ఇక్కడకు వచ్చిన రాష్ట్రపంచాయతీ రాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి 11 వ తేదీన పరిషత్ కార్యాలయ ఆవరణలో పంచాయతీరాజ్ అధికారులతో చర్చలు జరిపారు.

సిబ్బందిపై పనియానిని తగ్గించి, అభివృద్ధి కార్యక్రమాలపై హెచ్చు వ్యయం చేయవలసిందిగా ఎందరు తీరాజ్ అధికారులకు, అనధికారులకు మంత్రి సలహా ఇచ్చారని తెలుస్తున్నది.

వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని మంత్రి హామీ ఇచ్చారట.

గ్రామసేవకుల సంఖ్యను కూడా తగ్గించడం జరుగుతుందని మంత్రి సూచించినట్లు తెలుస్తున్నది.

పులిగడ్డ గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

దివి తాలూకా, పులిగడ్డ గ్రామ పంచాయితీ తాలూకు ఈ దిగువ పుదహరించిన నేత్రపాడులు, స్టేషనరీ తూములకు సీలువేసిన టెండర్లు 20-3-67 తేదీ సాయంత్రం 4-00 గంటలకు ... దిగువ సంతకము చేసినవారి చేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని టెండర్లు స్వీకరించబడును అదే రోజు సాయంత్రం 4½ గంటలకు టెండరు దారులు సమక్షమున సదరు స్వేరు పాడులకు వచ్చిన టెండర్లు తెరువబడును. సదరు స్వేరు పాడులకు టెండర్లు పెట్టదలచు వారు డిపాజిట్లు కట్టి టెండర్లు పెట్టవలెను. డిపాజిట్టు కట్టి టెండర్లు అంగీకరించబడని వారు టెండరు దారులు పులిగడ్డ పంచాయితీ కంట్రాక్టరుదారు ఉండవలెను మిగిలిన పేరములన్నియు పంచాయితీ ఫీసు పనిచేయు కాలకాలములో తెలుసుకొనవలెను.

పని పేరు	మొత్తం	డిపాజిట్టు
1 పంపు సామానులు	1000/-	50/-
2. స్టేషనరీ	200/-	10/-
3, 9" డయామీటరు 12' బారుగల తూములు	12	
4 1 డయామీటరు 12' బారుగల తూము	} 24	
5 1' డయామీటరు 12' బారుగల తూములు		

మండలి వెంకట సుబ్బారావు

13-3-67. సర్పంచి.



విజయవాడలో కాంగ్రెసు శాసన సభ్యులు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, మరుపిళ్ళ చిట్టి గార్లకు శ్రీ జి ఎస్ రాజు అధ్యక్షతన సన్మానం జరిగింది. ఎడమనుంచి: శ్రీయుతులు పచి పులుసు సుబ్బారావు. టి. వి. ఎస్ చలపతిరావు, జి. ఎస్. రాజు, మరుపిళ్ళ చిట్టి. కాకరపర్తి భావనారాయణ

దాళ్వాపైరుకు విమానంనుంచి మందుజల్లే కృషి

రేపల్లెలో ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె, మార్చి 14 — రేపల్లె, పల్లపట్ల పంచాయతీ సమితులకు చెందిన నాలుగు వేల ఎకరాలలో దాళ్వా వరిపైరుపై విమానం ద్వారా మందుజల్లే కార్యక్రమానికి మొన్న గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం ప్రారంభోత్సవం చేశారు. సభలో గుంటూరుజిల్లా పోలీసు సూపరింటెండెంటు జండా ఎగురవేశారు. సభకు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ మేదూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు రేపల్లె పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ డి బుచ్చిరావు స్వాగతపలుకుతం సమర్పించారు.

శ్రీ నాగేశ్వరరావు మాట్లాడుతూ, రైతులు అధికాహారోత్పత్తికి తోడ్పడవలెనని, వచ్చే సంవత్సరం 20వేల ఎకరాల భూమిలో వరి సాగుకు ప్రభుత్వం కృషిచేస్తున్నదని చెప్పారు.

జిల్లా కలెక్టరు ఉపన్యసిస్తూ, రేపల్లె తాలూకాలో గత సంవత్సరంకంటె ఈ సారి ఎక్కువ భూమి సాగుకు వనరులున్నాయని చెప్పారు.

శ్రీయుతులు కాండ్రూరి సీతారామయ్య, పల్లపట్ల సమితి ప్రెసిడెంటు తుంగల రాధాకృష్ణమూర్తి, గవర్నమెంటు మార్కెటింగ్ ఆఫీసరు అర్ వి. ఎస్ రావు, తెనాలి ఆర్. డి. ఓ. కె. రామకృష్ణ పరమహంస, సస్యరక్షణ అధికారి కోటేశ్వరరావు, రేపల్లె మునిసిపల్ చైర్మన్ నేతి వెంకటరమణ, యార్లగడ్డ సుబ్బారావు, మండలి సుబ్రహ్మణ్యం కూడా సభలో ప్రసంగించారు.

గుంకలాంలో ఆరు వందల ఇండ్లు దగ్ధం

ప్రమాదంలో బాలుని దుర్మరణం: మూడు లక్షల కిమ్మతుగల ఆస్తి బుగ్గిపాలు

జగాపురం, మార్చి 14 —

విశాఖజిల్లా విజయనగరం తాలూకా గంట్యాడ సమితికి చెందిన గుంకలాం గ్రామంలో మొన్న ఘోరమైన అగ్నిప్రమాదం సంభవించి ఆరు వందలకు పైగా ఇండ్లు దగ్ధమయాయి

వరకురామప్రీతి అయిన వాటిలో హరిజనులు, కుమ్మరులు, యాదవ, వడ్రంగులు మొదలయినవారి పూరి గుడిసెలే అధికంగా వున్నాయి.

ఈ ప్రమాదంలో అయిదు సంవత్సరాల వయసుగల బాలుడు భయపడి ఇంటిలోకి చొరబడడంతో అగ్నికి ఆహుతయి పోయాడు.

సుమారు 10-30 గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం ప్రారంభమై గాలి చెలరేగి దంవలని ఉరంతటిని రెండుగంటల వ్యవధిలోనే భస్మీపటలం చేసివేసినది. అగ్ని జ్వాలలు ఉధృతంగా లేచిన స్థితిలో సామానులను రక్షించుకోలేకపోవడంవల్ల చాలా వరకు అవి బుగ్గిపాలయాయి

ఇటీవల కాలంలో ఇంత ఘోరమైన అగ్నిప్రమాదం ఈ ప్రాంతంలో జరగలేదని భావిస్తున్నారు.

నిరాశ్రయులైన పేదజనం నిలువనీడలేక అల్లాడుతున్నారు.

ఇండ్ల పనులు చేసుకొని జీవించే వడ్రంగులకు చెందిన కొన్నివేల పనిముట్లు కాలిపోవడంవలన వారు విశేషమైన నష్టానికి గురయ్యారు

అగ్ని బాధితుల రక్షణకు ప్రభుత్వం తక్షణం సాయంచేయకపోతే, వారు అపకష్టాలకు గురయే ప్రమాదం వున్నదని విశాఖ జిల్లా గ్రంథాలయ సంఘం కార్యదర్శి శ్రీ జయంతి రామలక్ష్మణమూర్తి పేర్కొన్నారు.

కొఠారి కమిషన్ నివేదికపై సదస్సు

కడప జిల్లా ఉపాధ్యాయ పరిషత్తు ఆధ్వర్యాన

కడప, మార్చి 4— కడపజిల్లా ఉపాధ్యాయ పరిషత్తు అధ్వర్యాన ఇక్కడి శ్రీరామకృష్ణ హయ్యర్ సెకండరీ స్కూలులో రెండు రోజుల పాటు కొఠారి కమిషన్ నివేదికపై సదస్సును జరిపారు. శ్రీ పి శుభంగరావు దీనిని ఏర్పాటుచేశారు.

కడపజిల్లా ఉపాధ్యాయ పరిషత్తు ప్రెసిడెంటు శ్రీ ఎస్. వి. నారపరెడ్డి సదస్సుకు అధ్యక్షత వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ.వి. నాయుడు సదస్సుకు ప్రారంభోత్సవం కావించారు. శ్రీయుతులు ఎస్.చంద్రశేఖర్ అయ్యర్. పి. రామయ్య చౌదరి. శ్రీ ఎం. మాధవరావు కొఠారి కమిషన్ నివేదికలోని విశేషాలను, సదస్సు ప్రాముఖ్యతను వివరించారు.

సెమినారుకు హాజరైన ఉద్యావేత్తలందరు నలుగు గ్రూపులుగ విడిపోయి చర్చలు జరిపారు. మొదటి జట్టు శ్రీ పి. మాలిక్ మొయినుద్దీన్ నాయకత్వాన, రెండవజట్టు శ్రీ జె హనుమచ్ఛాస్త్రి అధ్వర్యాన, మూడవ జట్టు శ్రీ బి. సిద్దారెడ్డి అధ్యక్షతన, నాల్గవ జట్టు శ్రీ కె. వరదారెడ్డి నాయకత్వాన గోష్ఠులను నిర్వహించారు.

రెండవ రోజు సాయంత్రం జరిగిన సదస్సుకు శ్రీ ఎం, మాధవరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు అర్.రంగనాథుల, వి. ఎస్. శాస్త్రి, పి. ప్రభాకరరావు సదస్సు అవశ్యకత,ఉపాధ్యాయుల కర్తవ్యాలగురించి ఉపన్యసించారు.

గెజిటెడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి సుగుణా పీటర్సు, శ్రీయుతులు ఎం. మాధవరావు, పి. రామయ్యచౌదరి, ఎస్. చంద్రశేఖర్ అయ్యర్ చర్చలలో పాల్గొని సలహాలిచ్చారు, శ్రీయుతులు డి. అంకయ్య, ఎం. జానకిరామ్, పి. వి. చలపతి మొదలయినవారు సదస్సుకు కావలసిన వసతులను సమకూర్చి నిర్వహించారు. ఉపాధ్యాయ పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ బి. సుబ్బన్న వందన సమర్పణంతో సదస్సు జయప్రదంగా ముగిసినది.

తిమ్మరాజుపాలెం అగ్నిప్రమాదంలో ఇరువురి దుర్మరణం

నిడదవోలు, మార్చి 14— నిడదవోలు శివారు తిమ్మరాజుపాలెంలో అరవ తేదీ సాయంకాలం అగ్నిప్రమాదం సంభవించి 37 ఇండ్లు పూర్తిగా కాలిపోయాయి. సుమారు వంద కుటుంబాలవారు నిరాశ్రయులయారు

శ్రీమతి కామిశెట్టి మహాలక్ష్మి (35), శ్రీ సంకు అప్పారావు కుమార్తె లక్ష్మి (3) అనే బాలిక అగ్ని ప్రమాదంలో అసువులను కోల్పోయారు. శ్రీ పి. శేషయ్యకు చెందిన 2,500 నగదు కూడా కాలిపోయినదని తెలిసింది.

శ్రీ దేవులపల్లి గోపాలకృష్ణశాస్త్రి తదితర గ్రామ పెద్దలు అగ్ని బాధితులకు అన్నదానం చేశారు. కొవ్వూరు తహశీల్దారు శ్రీ బి. వెంకటస్వామినాయుడు, శాసన సభ్యులు శ్రీ గుంటుముక్కల సుబ్బారాయుడు అగ్నిప్రమాదానికి గురయిన ఇండ్లను పరిశీలించి వచ్చారు.

ఎమ్మెల్యేజుపాలెం అగ్ని బాధితులను, ప్రాణాలు కోల్పోయిన వారికుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవలసినదిగా శ్రీ బుచ్చిరాయుడు ప్రభుత్వాన్ని కోరారు.

కృష్ణపాడు, కంపమళ్ళలో 48 గడ్డివాములు దగ్ధం

నంద్యాల, మార్చి 14— కర్నూలు జిల్లా కోయిలకుంట్ల తాలూకా కృష్ణపాడులో నిదవ తేదీన సంభవించిన అగ్నిప్రమాదంవల్ల 13 గడ్డివాములు దగ్ధమయాయి. నష్టం రెండు వేల రూపాయలు.

కంపమళ్ళలో 11వ తేదీన జరిగిన అగ్నిప్రమాదంలో 35 గడ్డివాములు భస్మీపటలమయాయి. నష్టం అయిదువేల రూపాయలు.

ఈ రెండు స్థలాలకు స్థానిక అగ్నిమాపక దళం వెళ్ళి మంటలను అదుపులోకితెచ్చినది.

శ్రీ సిద్ధారెడ్డికి ఖమ్మంలో సన్మానం

ఖమ్మం, మార్చి 14— రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ సీలం సిద్ధారెడ్డికి ఖమ్మంలో సన్మానం జరిగింది. మంత్రిని పురవీధులగుండా ఊరేగించారు. ఈ ఊరేగింపులో అనేకమంది పౌరులు పాల్గొన్నారు.

శాసనసభ్యులు శ్రీ కె. కాంతయ్య, శ్రీ దుగ్గినేని వెంకయ్య, శాసనమండలి సభ్యుడు శ్రీ హీరాలాల్ మోరియా, జిల్లా కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ లక్కిలేని నరసయ్య ప్రభృతి ప్రముఖులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

విపణి వీధి

విజయవాడ, మార్చి 14 —

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాం	359-00
" 10 గ్రాములు	5-6

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	410-00
పాతవి	430 00
పాలకొల్లులో కొత్తవి	370-00
పాతవి	390-00
అమలాపురంలో కొత్తవి	350-00
పాతవి	390-00

ధాన్యం

అక్కుమన్ను	31-3
నెంబర్లు	37-13

బియ్యం

అక్కుమన్ను	65-32
నెంబర్లు	73 02

అపరాలు

కందులు	94-00
మినుములు	140-00
పెసలు	122-00
శనగలు	145-00
వేరుశనక్కాయ	147-32
వేరుశనగపప్పు	218-75
వేరుశనగనూనె	449-60

మద్రాసు మార్కెట్

(టపెనింగ్)

మద్రాసు, మార్చి 14 —

వేరుశనగ నూనె	440-00
వేరుశనగ పిండి	49-00
వేరుశనగపప్పు	170-00
ఆముదం నూనె	335-00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, మార్చి 14—

శ్రీ కె జయప్రకాష్‌రామ్ అండ్ కొ వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. (ఫోన్ నెం. 43989)

[ధరలు 100 కె జి. లకు]

పసుపు	150-00	160-00
కందులు	108-00	110-00
ఎర్ర కందులు	95-00	96-00
పెసలు	124-00	125-00
మినుములు	148-00	152-00
శనగలు	138-00	142-00
నల్ల ఉలవలు	60-00	62-00
బెల్లం	100-00	115-00
తైదులు	64-00	65-00
మిర్చి	345-00	360-00
చింతపండు కొత్తది	190-00	205-00
ఉల్లిగడ్డలు	26-00	29-00
కుసుమలు	102-00	109-00
నువ్వులు [తెల్లవి]	220-00	250-00
ప్రతిగింజలు	80-00	88-00
పెద్ద కందిపప్పు	134-00	135-00
చిన్న కందిపప్పు	118-00	120-00
నీరుశనగపప్పు	114-00	115-00
ధనియాలు	190-00	210-00
ఇలాతికాయ	130-00	135-00
ఇలాతిపలుకులు [పెద్దవి]	250-00	255-00
ఇలాతిపలుకులు [చిన్నవి]	160 00	180 00
ఆముదాలు	145-00	148-00
మినపప్పు	196-00	198-00
పెసరపప్పు	168-00	170-00
మంచినూనె	45-25	—
గోధుమలు	140-00	145-00
ఎర్రగోధుమలు	110-00	120-00

శ్రీ వి. బి. రాజుకు శ్రీ తెన్నేటి లేఖ

సివిల్ సప్లయిస్ అధికార్ల ప్రవర్తనపై ఫిర్యాదు

హైదరాబాద్, మార్చి 14 — లోకసభ సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజుకు ఒక లేఖవ్రాస్తూ, "మరికొంచెం నాగరికంగా వవర్తించమని సివిల్ సప్లయిస్ అధికారులకు సలహా ఇవ్వండి" అని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

కనీస రేషన్‌ల సరఫరా విషయమై తగు చర్యలు గైకొనవలసిందిగా మంత్రిని ఆయన అభ్యర్థించారు.

కొద్ది మొత్తాలలో బియ్యం తీసుకువెళుతున్న వ్యక్తులను కూడా సివిల్ సప్లయిస్ అధికారులు భయపెట్టిన అనేక సంఘటనలను శ్రీ తెన్నేటి తమ లేఖలో ఉదహరించారు.

"బలిష్ఠులైన సివిల్ సప్లయిస్ అధికారులు వ్యక్తుల ఎట్ల మోరటుగా ప్రవర్తించి వారిని రోడ్డుమీద పడవేసిన దృశ్యాలు నేను కళ్ళారా చూచాను. విజయవాడ, ఏలూరు, విశాఖపట్నం, కాకినాడలలో ఇటువంటి సంఘటనలే సంభవించాయి. విశాఖపట్నంలో చాలామంది బీదవారికి రేషన్ కార్డులు ఇవ్వలేదు, రేషన్‌లు ఇవ్వడంలేదు"అని శ్రీ విశ్వనాథం తమ లేఖలో వివరించారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడిన పశ్చిమ బెంగాల్, మద్రాసువంటి రాష్ట్రాలలో బియ్యాన్ని అక్రమంగా నిల్వచేసిన వారు బియ్యాన్ని ఎలా విడుదల చేసినదీ శ్రీ రాజు దృష్టికి శ్రీ తెన్నేటిగారు, వాస్తవిక దృక్పథంతో వ్యవహరించవలసిందిగా శ్రీ రాజును కోరారు.

కాలేజీల "ప్లానింగ్ ఫోరం"ల సదస్సు: తిరుపతిలో

తిరుపతి, మార్చి 14 — శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం క్రింది అనేక కళాశాలల "ప్రణాళిక చర్చాగోష్ఠుల" సదస్సు 12 వ తేదీన ఇక్కడ జరిగింది.

పబ్లిటింగ్ ప్రొఫెసర్ శ్రీ ఎస్. కె. ఏకాంబరం సదస్సుకు ప్రారంభోత్సవం చేశారు.

వ్యవసాయాభివృద్ధి, విదేశమారకద్రవ్యం అవసరాలు, ద్రవ్యోల్బణం, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి సంబంధించిన సమస్యలు మొదలైన అంశాలపై పలువురు ప్రసంగ వ్యాసాలను చదివారు.

ప్రణాళికలకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చలు జరిగాయి.

భీమవరంలో శివరాత్రి ఉత్సవాలు

భీమవరం, మార్చి 14 — పంచారామ క్షేత్రాలలో ఒకటి అయిన గునుపూడి శ్రీ సోమేశ్వరస్వామి ఆలయంలోను, స్థానిక భీమేశ్వరస్వామి ఆలయంలోను మహాశివరాత్రి రోజున పది వేల మందికి పైగా భక్తులు అభిషేకాలు, అర్చనలు జరిపారు. రథోత్సవాలలో తాలూకాలోని ప్రజలు పాల్గొన్నారు.

శివరాత్రి రోజున శ్రీ పురాణపండ రామమూర్తి భీమేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి మహాత్మ్యం గురించి ఉపన్యసించారు. ట్రస్టుబోర్డు తరపున శ్రీ సుంకర ముసలయ్య వాటిని ఏర్పాటు చేశారు. గునుపూడి, భీమవరం గ్రామాలలో హరికథలు, భజనలు, నాటకాలను ఏర్పాటు చేశారు. మునిసిపాలిటీ వారు, పోలీసువారు పారిశుద్ధ్యం, బందోబస్తు ఏర్పాట్లు కావించారు.

పోచంపల్లిలో మద్యనిషేధ కార్యకర్తల శిక్షణ శిబిరం

హైదరాబాద్, మార్చి 14— ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ కార్యకర్తల శిక్షణ శిబిరానికి పోచంపల్లిలో ప్రముఖ నిర్మాణ కార్యకర్త శ్రీ జగన్నాథశాస్త్రి శనివారంనాడు ప్రారంభోత్సవం చేశారు.

ప్రారంభోత్సవానికి శ్రీ ప్రభాకర్‌జీ అధ్యక్షతవహించారు.

శ్రీ చుండి జగన్నాథం, శ్రీ ఉమాపతి కేశవరావు, జి మాణిక్యరావు, శ్రీ జయరావు, శ్రీ వి. రామచంద్రారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

ధర్మపురిలో సత్రానికి మంత్రి శ్రీ నరసింహారావుచే 31 న శంకుస్థాపన

హైదరాబాద్, మార్చి 14— కరీంనగరం జిల్లా జగిత్యాల తాలూకా ధర్మపురిలో తిరుమల తిరుపతి దేవస్థానం సత్రానికి 31 వ తేదీ ఉదయం 8-30 గంటలకు న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శంకుస్థాపన చేస్తారు.

నాయుడుపేటలో త్యాగరాజ ఉత్సవం

నాయుడుపేట, మార్చి 14 — ఇక్కడ పదవ తేదీరాత్రి శ్రీ పదివేటి అలేయ్య అధ్వర్యాన శ్రీ త్యాగరాజస్వామి ఉత్సవం జరిగినది. సభకు "పద్మశ్రీ" చిత్తూరి వి. నాగయ్య అధ్యక్షత వహించారు. శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు ఉపన్యసించారు. ఈ సందర్భంగా ఎర్పరచిన కమిటీ అధ్యక్షులుగా శ్రీ పెసల గురవయ్య శెట్టిని నియమించారు.

ప్రతి సంవత్సరం ఇక్కడ త్యాగరాజ ఉత్సవాలను ప్రజలు పెద్దఎత్తున జరుపుతారు.

మద్రాసు రాజ్యం పిక్చర్సు తరపున శ్రీ ఎం. పుండరీకాక్షుడు, శ్రీ నాగయ్య సంగీత దర్శకులు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావును పుష్పమాలాలంకృతునిచేశారు.

శ్రీ విజయభాస్కర్‌రెడ్డి

హైదరాబాదు, మార్చి 14— రాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ కె. విజయభాస్కర్‌రెడ్డి 17 వ తేదీన హైదరాబాదులో బయలుదేరి తాండూరు వెడతారు. అక్కడ రైస్‌మిల్లు ప్రారంభోత్సవంలో పాల్గొంటారు.

వివాహమహోత్సవాలు

కాకినాడ, మార్చి 14 — శ్రీ కృష్ణ మోటారు స్టోర్సు మేనేజింగ్ పార్టనర్, మాజీ మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ పుట్టా వెంకటరమణమూర్తి తన ద్వితీయ కుమార్తె సౌభాగ్యవతి సూర్యకుమారిని పెద్దాపురం వాస్తవ్యులు శ్రీ కె. రాజారావు, కుమారుడు చిరంజీవి జగన్ననిరావుకు ఇచ్చి నిన్న ఉదయం ఇక్కడి తమ స్వగృహంలో వైభవంగా వివాహం జరిపారు. ఈ వుత్సవానికి పెక్కుమంది పురప్రముఖులు హాజరయ్యారు.

• • •

విజయవాడ, మార్చి 14 - గుడివాడలో స్పెషల్ వర్చేజింగ్ ఆఫీసరు శ్రీ యెగ్గల నీలారామమూర్తి పెద్ద కుమారుడు చిరంజీవి రామకృష్ణకు, శ్రీకాకుళం వాస్తవ్యులు శ్రీ ఎం. నారాయణరావు పుత్రిక సౌభాగ్యవతి పద్మకు నిన్న తెల్లవారుజామున ఇక్కడి అరండల్ పేటలోని శరన్ బిల్డింగ్స్‌లో వివాహ మహోత్సవం వైభవోపేతంగా జరిగినది. శ్రీమతి బొందలపాటి శకుంతలాదేవి, శ్రీయుతులు పండిత గొంగిరెపాటి వెంకట సుబ్బయ్య, పంజీవదేవ్, కలిదిండి నారాయణరాజు, ఎం. అప్పారావు, ఎస్. బంగారప్పలనాయుడు, మరి పెక్కుమంది ప్రముఖులు వివాహానికి అధ్యక్షత వహించారు. అనేకమంది అధ్యాపకులు, పెద్దలు తదితరులను ఆశీర్వదించారు.

క్రీడాభిరామం

ఇండియా ఆటగాడు సేథీకి మలేసియన్ గోల్ఫ్ పతకం

కౌలాలంపూర్ మార్చి 14 —

మలేసియన్ ఓపెన్ ఎమెచ్యూర్ గోల్ఫ్ ఛాంపియన్ షిప్ ఇండియా ఆటగాడు పి జి. సేథీకి లభించింది.

ఇక్కడ గత నాలుగు రోజులుగా జరుగుతున్న మలేసియన్ ఓపెన్ ఎమెచ్యూర్ గోల్ఫ్ ఛాంపియన్ షిప్స్‌లో ఇండియా ఆటగాడు పి. జి. సేథీకి సరాసరి 296 పాయింట్లు వచ్చాయి.

దీంతో గోల్ఫ్ ఛాంపియన్ షిప్ పి. జి. సేథీ కైవసం చేసుకొన్నారు

నిన్న జరిగిన ఫైనల్ రౌండులో కూడా పి. జి. సేథీ 72 పాయింట్లు సాధించాడు.

వెస్ట్‌ఇండియన్ టెస్ట్‌క్రికెటర్ సర్ ఫ్రాంక్ వారెల్ మృతి

లండన్, మార్చి 14— వెస్ట్ ఇండీస్‌కు చెందిన టెస్ట్ క్రికెటర్ సర్ ఫ్రాంక్‌వారెల్ నిన్న జమైకాలోని కింగ్‌స్టన్‌లో మృతిచెందినట్టు జమైకన్ హైకమిషనరుకు చెందిన అధికార ప్రతినిధి ఒకరు నిన్నరాత్రి తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు కోల్ ఫీల్డ్ వాలీబాల్ టైటిల్

మార్గరీటా, మార్చి 14— మొన్న ఇక్కడ ఆంధ్రప్రదేశ్ పశ్చిమ బెంగాల్ జట్టులమధ్య జరిగిన ఆలిండియా కోల్ ఫీల్డ్ వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్స్‌లో ఆంధ్రప్రదేశ్ గెలుపొందింది.

ఈ విజయంతో వాలీబాల్ ట్రైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ తిరిగి మూడవసారి కూడా కైవసం చేసుకొన్నది.

సుందర్‌లాల్‌పై లీలాప్రసాద్ గెలుపు

ఈస్ట్‌కోస్ట్ టెన్నిస్ ఫలితాలు

విజయవాడ, మార్చి 15— ఆంధ్ర జంఖానా కోర్టులో నిన్న ఉదయం ప్రారంభమైన ఈస్ట్‌కోస్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ పోటీ ప్రిలిమినరీ రౌండ్సులో ఇతర పట్టణాలకు చెందిన క్రీడాకారులు ఆధిక్యం వహించారు.

కలెక్టర్ శ్రీ జయకర్ పి. జాన్సన్ సతీమణి శ్రీమతి కాథరిన్ జాన్సన్ ఈ టోర్నమెంట్స్‌ను ప్రారంభించారు.

కలెక్టర్ అధ్యక్షత వహించారు. శ్రీ వై. వి. సుబ్రహ్మణ్యం అతిథులకు స్వాగతం చెప్పారు.

వి. సుందర్‌లాల్, లీలాప్రసాద్‌ల మధ్య జరిగిన ఆట నిన్నటి ఆటలలో కెల్లా ఉత్తేజంగా వున్నది.

నిన్న జరిగిన మ్యాచ్‌లలో ఈ క్రింది వారు గెలుపొందారు.

పురుషుల సింగిల్స్: పి. బాలకృష్ణ (నూజివీడు) బి.సీతారామయ్య పై 2-6, 6-3, 6-6 స్కోరుతో గెలుపొందారు. ఎం. గోపాలరావు (నూజివీడు) చేతిలో లక్ష్మణరావు 6-0 7-5 స్కోరుతో అపజయం పొందారు:

ఎల్. నరసింహారావు (బందరు) 6-4, 1-6, 7-5 స్కోరుతో ఎస్. సత్యనారాయణను ఓడించారు. పి.హరిగోపాల్ (ఏలూరు) బి. కొండలరావు (నూజివీడు)పై 6-3 6-2 స్కోరుతో విజయాన్ని సాధించారు. లీలాప్రసాద్ 6-2, 6-4 స్కోరుతో బి. సుందర్‌లాల్‌ను ఓడించారు.

పురుషుల డబుల్స్:

ఎం. వి. జి. కృష్ణారావు, టి. పార్థసారథిలు 6-3, 6-0 స్కోరుతో ఎస్. సత్యనారాయణ, ఎస్. భాస్కర్‌లను ఓడించారు.

నేషనల్ హాకీ ఛాంపియన్ షిప్పులో ఆంధ్రజట్టు ప్రతిభ

మదురై, మార్చి 14 — ఆంధ్ర, ఢిల్లీ

క్రమబద్ధమైన పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి

ఇండియాకు శ్రేయస్కరమని శ్రీ సంతానం వివరణ

పెనుగుపాడు, మార్చి 14 — భారతదేశం లాంటి దేశానికి క్రమబద్ధంగా, ఒక పద్ధతిలో, స్వల్పకాలంలో పెట్టుబడిదారీ విధానాన్ని అభివృద్ధి చెందించడం శ్రేయస్కరమని ఫైనాన్స్ కమిషన్ మాజీ అధ్యక్షుడు శ్రీ కె. సంతానం మొన్న ఇక్కడి చెప్పారు.

దేశం ఈవ్యవస్థని అతిజాగరూకతతో క్రమబద్ధంగా అనుసరించాలని ఆయన హెచ్చరించారు. ఇందువల్ల పెద్ద ఎత్తున నిరుద్యోగం ఏర్పడే ప్రమాదం తప్పిపోగలదని ఆయన అన్నారు.

"సోవియట్ ప్రభుత్వ పెట్టుబడిదారీ విధాన" అన్న అంశంపై ఇక్కడ ప్రసంగంచేస్తూ శ్రీ సంతానం పైవిధంగా వివరించారు.

గరిష్ఠ పరిమితిలో సంపదను సంతరించి పెట్టి, ఎక్కువరేటులో సాంఘిక భద్రతను సాధించిపెట్టగల పెట్టుబడిదారీ విధానంలోని పద్ధతిమాత్రమే వుండి, మిగతా పెట్టుబడిదారీ విధానంలోని లోపాలన్నీ తొలగించివేయబడగలవని గత అనుభవం చాటిచెబుతున్నదని ఆయన వివరించారు.

శ్రీమతి గాడ్‌ఫ్రే

అసెంబ్లీలో ఆంగ్లో-ఇండియన్ ప్రతినిధిగా నియామకం

హైదరాబాద్, మార్చి 14 — రాష్ట్రశాసన సభలో ఆంగ్లో ఇండియన్ ప్రతినిధిగా శ్రీమతి ఎం. గాడ్‌ఫ్రేను గవర్నర్ నామినేట్ చేశారు.

ఈమె నియామకంతో రాష్ట్ర శాసన సభ్యుల సంఖ్య 288 అయినది.

శ్రీమతి గాడ్‌ఫ్రే వయస్సు 47 సంవత్సరాలు. ఈమెకు ఇద్దరు పిల్లలు వున్నారు. సాంఘిక సేవకురాలు. ఆంధ్రప్రదేశ్ ఆంగ్లో-ఇండియన్ అసోసియేషన్ ప్రముఖ కార్యకర్త.

శ్రీమతి గాడ్‌ఫ్రే ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టభద్రురాలు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆఫీసులో 20 ఏళ్ళపాటు పనిచేశారు. కొంతకాలంపాటు టీచర్‌గా కూడా పనిచేశారు.

గుజరాత్ అసెంబ్లీకి సరన్‌భాయ్ పటేల్ ఎన్నిక

అహమ్మదాబాద్, మార్చి 14 — రాజకోటజిల్లా జెట్‌పూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి సరన్‌భాయ్ పటేల్ స్వతంత్ర, జనసంఘం, ఇండిపెండెంట్ అభ్యర్థులను ఓడించి గుజరాత్ అసెంబ్లీకి ఎన్నికయినట్టు నేడు ప్రకటించారు.

ఢిల్లీలో సాహిత్య అకాడమీ తరపున సంస్కృత పండితుడు డాక్టర్ వి. రాఘవన్‌కు రాష్ట్రపతి రాధాకృష్ణన్ బహుమతి ప్రదానం చేస్తున్నారు

రాష్ట్రానికి ఎక్కువగా రసాయనిక ఎరువులు

కేంద్రం కేటాయించగలదని ఢిల్లీ నుంచి తిరిగివచ్చిన శ్రీ తిమ్మారెడ్డి ఆశాభావం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 14 —

రాష్ట్రానికి భారీ మొత్తాలలో రసాయనిక ఎరువులను కేంద్రం కేటాయించగలదనే తాను విశ్వసిస్తున్నానని రాష్ట్ర వ్యవసాయ పశుసంవర్ధక శాఖమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు పత్రికా విలేకరుల సమావేశంలో చెప్పారు.

ఢిల్లీ నుంచి శ్రీ తిమ్మారెడ్డి నిన్న రాష్ట్ర రాజధానికి తిరిగి వచ్చారు.

ఢిల్లీలో తాను అధికారులతో రసాయనిక ఎరువులు, క్రిమిసంహారకౌషధాల సమస్యలపై చర్చలు జరిపినట్టు ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా లక్ష టన్నుల రసాయనిక ఎరువులు ఇవ్వబడగలవని తాను ఆశిస్తున్నానని ఆయన చెప్పారు.

కొన్ని రాష్ట్రాలలో చేసినట్టు ఆంధ్రప్రదేశ్‌లో కూడా తైచుంగ్ నేటివ్-1 రకాలకు సబ్సిడీలు చెల్లించాలని ఆయన సూచించారు.

శ్రీ చవాన్ 54 వ జన్మదినోత్సవం

పూనా, మార్చి 14 — కేంద్ర హోంమంత్రి శ్రీ చవాన్ 54 వ జన్మదినోత్సవం తన స్వగ్రామమైన కరడ్‌లో మొన్న అత్యంత ఉత్సాహవంతంగా జరుపబడింది.

ఈ సందర్భంలో హోంగార్డుల సైనిక విన్యాసంతోపాటు సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

61 మంది మిజో విద్రోహుల పట్టివేత

షిల్లాంగ్, మార్చి 14 — మిజో కొండప్రాంతంలో గత అయిదురోజులలో భద్రతాదళాలు 61 మంది మిజో ద్రోహులను పట్టుకున్నట్టు నిన్న ఇక్కడకు చేరిన అధికార వార్తలనుబట్టి తెలుస్తున్నది.

లుంగ్లెకు ఉత్తరంగా నాలుగు మైళ్ళ దూరంలోవున్న తోట్ లాంగ్‌వద్ద 26 మంది మిజో విద్రోహులను పట్టుకోవడంజరిగింది.

లెఫ్టినెంట్ బువాల్ హాలిరా, సార్జెంట్ మేజరు థాయియామున అనే ఇద్దరు మిజో నాయకులు గత గురువారం భద్రతాదళాలకు లొంగిపోయారు.

శ్రీశైలానికి టెలిఫోన్ సౌకర్యాలు

మార్కాపురం, మార్చి 13 — శ్రీశైలం పబ్లిక్ కాల్ ఆఫీసుకు తొమ్మిదవ తేదీన అతా టెంట్ జనరల్ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీశైలం పాజెక్టు అటో-ఎక్స్చేంజితో ఈ పబ్లిక్ కాల్ ఆఫీసును కలిపారు.

ఈ పబ్లిక్ కాల్ ఆఫీసు ప్రారంభోత్సవంతో శ్రీశైలంకు టెలిఫోన్ సౌకర్యాలను విస్తరించాలన్న చిరకాలవాంఛ నెరవేరింది.

హైదరాబాద్, మార్చి 14 — ఆంధ్రచేనేత కార్మికుల కాంగ్రెసు 20వ తేదీన ఇక్కడ సమావేశమై, పరిశ్రమలో ఏర్పడిన మాంద్యంపై చర్చలు జరుపుతుందని శ్రీ ప్రగడ కోటయ్య నిన్న ఇక్కడ ప్రకటించారు.

తెలుగు భాషాభివృద్ధికి కుతుబ్‌షాహీ రాజుల కృషి

రాజధాని సభలో శ్రీ దివాకర్ల జోహార్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ మార్చి 14 —

తెలుగు భాషా వికాసానికి సాహిత్యం అభివృద్ధికి కుతుబ్‌షాహీ రాజులు, అందులోను ప్రత్యేకంగా హైదరాబాద్ నగరం సంస్థాపకుడు కులికుతుబ్ షా విశేషంగా దోహదం చేశారని డాక్టర్ దివాకర్ల వెంకటావధాని చెప్పారు

కులికుతుబ్ షా దినోత్సవాలలో చివరి కార్యక్రమమైన తెలుగు సమావేశంలో పలువురు వక్తలు కులికుతుబ్ షాహీ సుల్తాన్‌లకు జోహార్లు అర్పించారు.

శ్రీ వెంకటావధాని తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, మహమ్మద్ కులి కుమారుడు జాంషెద్ కులి గొప్ప తెలుగు కవి అని, మరొక సులాన్ ఇబ్రహీం కులికుతుబ్ షా తెలుగు సాహిత్యం వికాసానికి ఎంతో దోహదం చేయడమే కాక తెలుగులో కవిత్వం కూడా వ్రాశారని ఈనాటికీ కూడా ఈయనను ఆంధ్రులు "మాలిక్ ఇబ్రహీం" అని సంస్కరిస్తూ వుంటారని చెప్పారు.

వివిధ భాషల అభివృద్ధికి కుతుబ్‌షాహీ రాజులు చేసిన దోహదం గురించి అనేక శాసనపద్యగేయాలలో ప్రశంసలు వున్నాయని, అబుల్ హసన్ తానీషాను ఈ రోజుకు కూడా "మంచిరాజు"అని అంటారని ఆయన తెలిపారు.

తానీషాకు మతసహనం వుండడమేకాక, భద్రాచలం రామదేవాలయం నిర్మాణానికి ఆయన ఆర్థికంగా సహాయం చేశారని శ్రీ అవధాని వివరం చేశారు.

ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖలో రీడర్ శ్రీ మాధవశర్మ మాట్లాడుతూ కుతుబ్‌షాహీల కాలంలో తెలుగు, ఉర్దూ భాషలు రెండూ సమానంగా అభివృద్ధి చెందడానికి అవకాశాలు కల్పించబడినవని చెప్పారు. ఆ కాలంలో ఒక కవియైన శ్రీ మల్లారెడ్డి ఆడుగురు కుతుబ్‌షాహీ రాజు

నర్మదా ప్రాజెక్టు

ఇద్దరు రష్యన్ నిపుణులచే స్థల పరిశీలన

భోపాల్, మార్చి 14 — ఇద్దరు సోవియట్ సాంకేతిక నిపుణులు ప్రస్తుతం నర్మదాలోయ ప్రాజెక్టు ప్రాంతాలను పరిశీలిస్తున్నారు

వారు జబ్బాపు సమీపానగల బర్గీ అను ప్రదేశాన్ని సందర్శించారు. అక్కడనే నర్మదా నదిపై బ్రహ్మాండమైన ఆనకట్టను నిర్మించవలసివుంది.

రష్యన్ నిపుణులు నర్మదానది జన్మస్థానమైన అమర్‌కంటక్ ప్రదేశాన్ని కూడా పరిశీలిస్తారు. వారు మార్చి 15 వ తేదీన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి.పి. మిశ్రాతో, ఇంజనీరుతో ప్రాజెక్టు సమస్యలపై చర్చలు జరుపుతారు.

ఖాండ్వాజిలాలో నర్మదానదిపై నిర్మించగోరిన పునాసా ప్రాజెక్టు ప్రాంతాన్ని కూడా వారు విమానం నుంచి పరిశీలిస్తారు

మొత్తం 300 కోట్ల వ్యయంతో కూడిన నర్మదా ప్రాజెక్టుకు రష్యన్ సహాయాన్ని పొందడానికి యత్నిస్తున్నట్టు తెలుస్తున్నది

మధ్యప్రదేశ్ ప్రభుత్వం నర్మదానదిని నౌకాయాన యోగ్యంచేయడానికి కూడా సంకల్పించింది.

ప్రముఖ జనసంఘ, ఆర్య సమాజ నాయకుడు శ్రీ కేశవచందర్ హృద్రోగం వల్ల నిన్న ఇక్కడ మరణించారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆర్యసమాజ మందిరంలో ఉపన్యాసమిస్తుండగా ఈసంఘటనజరిగింది. ఈయన వయస్సు 84 సంవత్సరాలు.

ఇండియాలో మత్స్య పరిశ్రమ అభివృద్ధి

నార్వే సహాయంపై ఢిల్లీలో చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 14 — ఇండియాలో మత్స్య పరిశ్రమాభివృద్ధికి కావలసిన సాంకేతిక సహాయం అందించడానికి సంబంధించి నార్వే భారత దేశపు అధికారుల మధ్య నిన్నటి నుంచి ఇక్కడ సంభాషణలు ప్రారంభమైనాయి.

ఇండియా బృందానికి అర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. జి. రామచంద్రన్ నాయకత్వం వహిస్తున్నారు. నార్వే బృందానికి నార్వే సహాయ సచివ ప్రధాన కార్యదర్శి ఆడ్మిరల్ అండర్‌సన్ నాయకత్వం వహించారు.

మత్స్య పరిశ్రమాభివృద్ధికి సంబంధించి 1952 నుంచి నార్వే భారతదేశానికి సహాయపడుతున్నది.

మైసూరులో ఒక్క ఏడాదిలో కాంగ్రెసు ప్రభుత్వ పతనం

సంభవమని ప్రతిపక్ష శాసనసభ్యుల హెచ్చరిక

మైసూరు మార్చి 14 — జనతా పక్ష అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రతిపక్ష శాసన సభ్యులు ప్రసంగాలు చేస్తూ, ఒక్క సంవత్సరంలో మైసూరులో కాంగ్రెసు ప్రభుత్వం పతనమైపోగలదని మధ్యంతర ఎన్నికలు జరగగలవని చెబుతూ, ఈ పరిణామాలకు సంసిద్ధంగా వుండవలసిందిగా ప్రజలకు హెచ్చరించారు.

సమావేశానికి శ్రీ సాకార్ చెన్నయ్య అధ్యక్షత వహించారు.

కేరళ స్వతంత్ర పార్టీ రాష్ట్ర మండలి 12వ తేదీన సమావేశమై డాక్టర్ రామచంద్రన్‌ను అధ్యక్షునిగా ఎన్నుకొన్నారు.

గ్రామదానాల ఉద్యమం

త్వరితం చేయడానికి సర్వసేవా సంఘ నిర్ణయం

నాగపూర్, మార్చి 14 — 50 వేల గ్రామదానాలను సంపాదించడానికై సర్వసేవా సంఘం ఈ ఉద్యమాన్ని త్వరితం చేయడానికి నిర్ణయించింది.

ఫిబ్రవరి నెలాఖరువరకు ఈ ఉద్యమాన్ని ప్రారంభించినప్పటి నుంచి 39,438 గ్రామదానాలు లభించాయి ఇనికాక 194 అభివృద్ధి బ్లాకులు ఒక జిల్లా పూర్తిగా (దర్పంగా) ఈ ఉద్యమంలో లభించినవి.

సర్వసేవా సంఘ కార్యక్రమాన్ని అనుసరించి నాలుగువేల గ్రామాలు బీహార్‌లోను, ఒరిస్సాలో 3,500 గ్రామాలను, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లలో వెయ్యేసి గ్రామాలను సంపాదించాల్సి ఉన్నది.



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor: Narla Venkateswara Rao